RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
నిజం మా విజన్
18వ వసంతంలోకి

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :349 గురువారం , ఏప్రిల్ 16, 2026, పేజీలు -20 వెల :5/-

# మహిళా బిల్లు, పునర్విభజన చట్టం

## పార్లమెంట్‌లో జరిగే చర్చతో తేలనున్న విషయం

తెలంగాణ పత్రిక ప్రతినిధి

చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించడానికి, నియోజక వర్గాల పునర్విభజనకు లింకు పెట్టడం ఎందుకని ప్రభుత్వాన్ని విపక్ష రాజకీయ పార్టీలు నిలదీస్తున్నాయి. ఇందులో కుట్ర కోణం దాగివుందని అంటున్నాయి. నేటి నుంచి పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల నేపథ్యంలో ఇప్పటికే దీనిపై అనేక కోణాల్లో విమర్శలు వస్తున్నాయి. దక్షిణాదికి అన్యాయం జరగబోతోందని తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి, తమిళనాడు సిఎం స్టాలిన్ తదితరులు ఆరోపిస్తున్నారు. ఈ రెంటిని కలపడంపైనా మండిపడు తున్నారు. అలాగే ఇదే విషయమై సామాజిక ఉద్యమకారులు ప్రశ్నించారు. కేంద్రం ఎంపీలకు పంపిణీ చేసిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లుపై వివిధ పక్షాలకు చెందిన నాయకులు పలు అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. ఈ బిల్లులో మొత్తం లోక్‌సభ స్థానాలను గరిష్ఠంగా 850కి పెంచాలని ప్రతిపాదించినప్పటికీ వాటిని రాష్ట్రాల వారీగా ఏ ప్రాతిపాదికన అమలు చేస్తారన్న దానిపై స్పష్టత ఇవ్వకపోవడాన్ని ప్రతిపక్షాలు తప్పుబడుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం అనధికారికంగా చెప్పినట్లు ఇప్పుడున్న సీట్లను 50శాతం పెంచితే అన్ని రాష్ట్రాల్లోనూ ఆ వాటా ప్రకారం పెరుగుతాయి. అలాకాకుండా ప్రస్తుతం అందుబాటులో ఉన్న తాజా జనాభా - మిగతా2లో



# మార్కెట్ యార్డ్‌ల అభివృద్ధికి కట్టుదిట్టమైన చర్యలు



తెలంగాణ పత్రిక ప్రతినిధి

తెలంగాణలో వ్యవసాయ మార్కెట్ యార్డ్‌ల అభివృద్ధి, పారదర్శకతపై కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోంది. ఈ మేరకు మార్కెటింగ్, మార్క్‌ఫెడ్ అధికారులతో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమగ్ర సమీక్షా సమావేశం నిర్వహించారు. మార్కెట్ యార్డ్‌ల అభివృద్ధి పనుల పురోగతి, రైతులకు అందుతున్న సౌకర్యాల పై ఆయన అధికారులతో చర్చించారు. గత రెండు సంవత్సరాల్లో మొత్తం రూ.568.50కోట్ల - మిగతా2లో

# వారసత్వ కట్టడాలను పరిరక్షించాలి



తెలంగాణ పత్రిక ప్రతినిధి

కుతుబ్ షాహీ టూంబ్స్‌లోని ఇంటర్ప్రిటేషన్ సెంటర్‌లో జరుగుతున్న పనులను పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణా రావు పరిశీలించారు. సెవెన్ టూంబ్స్ కటోరా హౌస్,- మిగతా8లో

# డీలిమిటేషన్ కేవలం రాజకీయ సవరణగా మిగలొద్దు

తెలంగాణ పత్రిక ప్రతినిధి

నియోజకవర్గాల పునర్విభజన అంశం పై కేంద్ర ప్రభుత్వానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరిక జారీ చేశారు. దక్షిణాదికి ప్రాతినిధ్యం తగ్గేలా డీలిమిటేషన్ జరిగితే అది కేవలం ఒక రాజకీయ ప్రక్రియగానో లేక చట్ట సవరణ గానో మిగిలిపోదని అన్నారు. మొత్తం దక్షిణ భారతదేశం అంతటా ఒక బలమైన ప్రజా ఉద్యమానికి దారితీస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ విషయంలో బీఆర్ఎస్ పార్టీ వైఖరిలో ఎలాంటి మార్పు లేదని తేల్చి చెప్పారు. మూడేళ్ల - మిగతా2లో



# మహిళా రిజర్వేషన్ బిల్లు, డీలిమిటేషన్ బిల్లుల పై కేసీఆర్ నిర్ణయం ఇదీ

తెలంగాణ పత్రిక ప్రతినిధి

భారత ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టనున్న మహిళా రిజర్వేషన్, నియోజకవర్గాల పునర్విభజన బిల్లుల పై మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్పందించారు. ఎర్రవెల్లిలోని తన నివాసంలో పార్టీ సీనియర్ నాయకులు కేటీఆర్, హరీశ్ రావులతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా దేశ, రాష్ట్ర రాజకీయాల పై వారి మధ్య చర్చ జరిగింది. మహిళా రిజర్వేషన్ - మిగతా2లో



# కాల్పుల విరమణ గడవు పొడిగించే ఛాన్స్ లేదు

తెలంగాణ పత్రిక ప్రతినిధి

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్‌తో కొనసాగుతున్న కాల్పుల విరమణను పొడిగించే ఆలోచన తనకు లేదని.. శాశ్వతమైన ఒప్పందం వైపే తాము మొగ్గు చూపుతున్నామని అన్నారు. టెహ్రాన్‌తో చర్చలు కొనసాగుతున్నప్పటికీ కాల్పుల విరమణను పునరుద్ధరించకుండానే అవి ముగిసే అవకాశముందని తెలిపారు. చర్చలు ఏవిధంగా ముగిసినప్పటికీ ఇరాన్‌తో ఒప్పందం కుదిరితేనే అందరికీ మంచిదన్నారు. - మిగతా2లో



# అమెరికా ఆర్థిక వ్యవస్థలో వసలదారుల కీలక భూమిక

తెలంగాణ పత్రిక ప్రతినిధి

అమెరికా ఆర్థికవ్యవస్థలో వలసదారులు కీలక పాత్ర పోషిస్తున్నారని అమెరికా ఉపాధ్యక్షుడు జేడీవాన్స్ అన్నారు. అదే సమయంలో ఇమిగ్రేషన్ ప్రోగ్రామ్స్‌పై కఠిన నియంత్రణ నూ సమర్థించారు. అమెరికా పౌరసత్వం పొందడం అంటే ఈ దేశ ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇవ్వడమేనని వాన్స్ - మిగతా2లో



# పునర్విభజన జనాభా ప్రకారమే రాజ్యాంగం నిర్దేశించింది కూడా ఇదే

తెలంగాణ పత్రిక ప్రతినిధి

నియోజకవర్గాల పునర్విభజన అంశం పై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కావాలనే అసత్య ప్రచారానికి తెరలేపారని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్‌రావు విమర్శించారు. బుధవారం వరంగల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సీఎం వ్యాఖ్యల పై ఘాటుగా స్పందించారు. - మిగతా2లో



# సిఎం రేవంత్ తీరు పై బిజెపి మండిపాటు

తెలంగాణ పత్రిక ప్రతినిధి

మహిళా రిజర్వేషన్లు, నియోజకవర్గాల పునర్విభజనపై సిఎం రేవంత్ రెడ్డి అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ రెంటినీ కలపడాన్ని కుట్ర కోణంగా అభిప్రాయపడ్డారు. దీనిపై అఖిలపక్షం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రధానికి లేఖ రాశారు. అయితే రేవంత్ అభిప్రాయాలను బిజెపి - మిగతా2లో



# పరిగిలో ఇండస్ట్రియల్ కారిడార్ పేరుతో భూసేకరణ

తెలంగాణ పత్రిక ప్రతినిధి

వికారాబాద్‌లో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవితను పోలీసులు అరెస్టు చేశారు. పరిగిలో ఇండస్ట్రియల్ కారిడార్ కోసం రైతుల భూములను బలవంతంగా సేకరిస్తున్నారని ఆరోపిస్తూ ఉదయం నుంచి కవిత ఆందోళన చేశారు. ఈ క్రమంలోనే రైతులతో కలిసి వికారాబాద్ ఆర్డీవో కార్యాలయం - మిగతా2లో



## కాల్పుల విరమణ గడవు పొడిగించే ఛాన్స్ లేదు

-మొదటిపేజీ తరువాయి

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్‌తో కొనసాగుతున్న కాల్పుల విరమణను పొడిగించే ఆలోచన తనకు లేదని.. శాశ్వతమైన ఒప్పందం వైపే తాము మొగ్గు చూపుతున్నామని అన్నారు. టెహ్రాన్‌తో చర్చలు కొనసాగుతున్నప్పటికీ.. కాల్పుల విరమణను పునరుద్ధరించకుండానే అవి ముగిసే అవకాశముందని తెలిపారు. చర్చలు ఏవిధంగా ముగిసినప్పటికీ ఇరాన్‌తో ఒప్పందం కుదిరితేనే అందరికీ మంచిదన్నారు. వాషింగ్టన్ –టెహ్రాన్ మధ్య కాల్పుల విరమణ అంగీకారం గడువు ఈనెల 21తో ముగియనుంది. ఈ నేపథ్యంలో చర్చల ద్వారా శాశ్వత శాంతిఒప్పందం కుదుర్చుకోవాలని అమెరికా ఎదురుచూస్తున్నట్లు ట్రంప్ పేర్కొన్నారు. పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్ వేదికగా రాబోయే రెండు రోజుల్లో మరోసారి ఇరాన్ అధికారులతో సమావేశమవనున్నట్లు తెలిపారు. రెండో విడత చర్చల పై ఆశాభావం వ్యక్తం చేస్తూ..ఆ రెండు రోజులు అద్భుతంగా ఉండబోతున్నాయన్నారు. గతంలో ఇరాన్‌లో ఉన్న అతివాద శక్తులు పోయి.. ప్రస్తుతం కొత్త పాలన నెలకొందన్నారు. కొత్త పాలకుతో కలిసి పని చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు.

## డీలిమిటేషన్ కేవలం రాజకీయ సవరణగా మిగలొద్దు

-మొదటిపేజీ తరువాయి

నియోజకవర్గాల పునర్విభజన అంశం పై కేంద్ర ప్రభుత్వానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరిక జారీ చేశారు. దక్షిణాదికి ప్రాతినిధ్యం తగ్గేలా డీలిమిటేషన్ జరిగితే అది కేవలం ఒక రాజకీయ పక్రియగానో లేక చట్ట సవరణ గానో మిగిలిపోదని అన్నారు. మొత్తం దక్షిణ భారతదేశం అంతటా ఒక బలమైన ప్రజా ఉద్యమానికి దారి తీస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ విషయంలో బీఆర్ఎస్ పార్టీ వైఖరిలో ఎలాంటి మార్పు లేదని తేల్చి చెప్పారు. మూడేళ్ల క్రితం తాము తీసుకున్న దృఢమైన నిర్ణయానికే కట్టుబడి ఉన్నామని పునరుద్ఘాటించారు. తామంతా గర్వించదగ్గ భారతీయులమని, దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న అత్యుత్తమ రాష్ట్రాల ప్రతినిధులమని కేటీఆర్ పేర్కొన్నారు. జనాభా నియంత్రణతో పాటు వివిధ రంగాల్లో అద్భుత ప్రగతి సాధిస్తున్న దక్షిణ రాష్ట్రాలకు, ఈ పునర్విభజన వల్ల రాజకీయంగా అన్యాయం జరగడం సమంజసం కాదని ఆయన అభిప్రాయపడ్డారు. అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాలను ప్రోత్సహించాల్సింది పోయి, వాటి ప్రాతినిధ్యాన్ని తగ్గించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని ఆయన విమర్శించారు. దేశంలోని అత్యున్నత ప్రజాస్వామ్య వేదిక అయిన పార్లమెంటులో తమ ప్రజల స్వరాన్ని, ప్రతినిధిత్వాన్ని అణచివేయాలని చూస్తే తాము నిశ్శబ్దంగా చూస్తూ ఉండబోమని స్పష్టం చేశారు. దక్షిణ భారతీయుల హక్కుల కోసం రాజీలేని పోరాటం చేస్తామని కేటీఆర్ ప్రకటించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకోవాలని అన్నారు. 'ఢిల్లీ పాలకులు మా మాట వినాలని, బుద్ధి ప్రబలాలని ఆశిస్తున్నాం' అంటూ సోషల్ మీడియా ఎక్స్‌లో కేటీఆర్ పోస్ట్ చేశారు.

## పునర్విభజన జనాభా ప్రకారమే

-మొదటిపేజీ తరువాయి

బుధవారం వరంగల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించారు. నియోజకవర్గాల పునర్విభజన అనేది రాజ్యాంగబద్ధమైన పక్రియ అని రాంచందర్‌రావు స్పష్టం చేశారు. సీట్ల పెంపు అనేది 2011 జనాభా లెక్కల ఆధారంగానే జరుగుతుంది. ఇందులో ఎలాంటి అనుమానాలకు తావులేదు. కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం ప్రజల్లో గందరగోళం సృష్టించేలా మాట్లాడుతూ రాజకీయం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రతిపాదించిన 'హైబ్రిడ్ సిస్టమ్' అనే విధానం ప్రపంచంలోనే ఎక్కడా లేదని రాంచందర్‌రావు ఎద్దేవా చేశారు. డీలిమిటేషన్‌కు సంబంధించి రేవంత్ రెడ్డి చెబుతున్న ప్రతిపాదనలు అసంబద్ధంగా ఉన్నాయని, అవేవీ చట్టబద్ధమైనవి కావని ఆయన కొట్టిపారేశారు. కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే ఇండియా కూటమి, కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో అపోహలు సృష్టిస్తున్నాయని ధ్వజమెత్తారు. నియోజకవర్గాల పెంపు విషయంలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందన్న ప్రచారంలో వాస్తవం లేదు. సీఎం రేవంత్ రెడ్డి తన బాధ్యతారాహిత్య వ్యాఖ్యలతో ప్రజలను తప్పుదోవ పట్టించడం మానుకోవాలని రాంచందర్‌రావు అన్నారు. దేశవ్యాప్తంగా డీలిమిటేషన్ పక్రియపై చర్చ జరుగుతున్న వేళ, రాష్ట్ర ముఖ్యమంత్రి చేస్తున్న వ్యాఖ్యలు కేవలం కేంద్ర ప్రభుత్వంపై బురద చల్లడానికేనని రాంచందర్‌రావు విమర్శించారు. పునర్విభజన పక్రియ చట్టప్రకారం పారదర్శకంగా జరుగుతుందని ఆయన ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.

## పరిగిలో ఇండస్ట్రియల్ కారిడార్ పేరుతో భూసేకరణ

-మొదటిపేజీ తరువాయి

వికారాబాద్‌లో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవితను పోలీసులు అరెస్టు చేశారు. పరిగిలో ఇండస్ట్రియల్ కారిడార్ కోసం రైతుల భూములను బలవంతంగా సేకరిస్తున్నారని ఆరోపిస్తూ ఉదయం నుంచి కవిత ఆందోళన చేశారు. ఈ క్రమంలోనే రైతులతో కలిసి వికారాబాద్ ఆర్డీవో కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు. ప్రభుత్వం పారిశ్రామికీకరణ ముసుగులో రైతుల పొట్ట కొడుతోందని ఆమె ఆరోపించారు. భూసేకరణ ఆపకపోతే ఉద్యమాన్ని ఉద్ధృతం చేస్తామన్నారు. తక్షణమే భూసేకరణ నోటిఫికేషన్‌ను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంతకుముందు స్థానిక ఎన్టీఆర్ చౌరస్తాలో రైతులు రాస్తారోకో నిర్వహించారు. ఈ క్రమంలో రైతులు, పోలీసుల మధ్య తోపులాట చోటుచేసుకుంది. దీంతో కొంతమందిని పోలీసులు అరెస్టు చేశారు. తెలంగాణ జాగృతి, ధర్మ సమాజ్ పార్టీలు రైతులకు సంఘీభావం తెలిపాయి.

# మహిళా బిల్లు, పునర్విభజన చట్టం

-మొదటిపేజీ తరువాయి

చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించడానికి, నియోజకవర్గాల పునర్విభజనకు లింకు పెట్టడం ఎందుకని ప్రభుత్వాన్ని విపక్ష రాజకీయ పార్టీలు నిలదీస్తున్నాయి. ఇందులో కుట్ర కోణం దాగివుందని అంటున్నాయి. నేటినుంచి పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల నేపథ్యంలో ఇప్పటికే దీనిపై అనేక కోణాల్లో విమర్శలు వస్తున్నాయి. దక్షిణాదికి అన్యాయం జరగబోతోందని తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి, తమిళనాడు సిఎం స్టాలిన్ తదితరులు ఆరోపిస్తున్నారు. ఈ రెంటిని కలపడం పైనా మండిపడు తున్నారు. అలాగే ఇదే విషయమై సామాజిక ఉద్యమ కారులు ప్రశ్నించారు. కేంద్రం ఎంపీలకు పంపిణీ చేసిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లు పై వివిధ పక్షాలకు చెందిన నాయకులు పలు అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. ఈ బిల్లులో మొత్తం లోక్‌సభ స్థానాలను గరిష్ఠంగా 850కి పెంచాలని ప్రతిపాదించినప్పటికీ వాటిని రాష్ట్రాల వారీగా ఏ ప్రాతిపాదికన అమలు చేస్తారన్న దాని పై స్పష్టత ఇవ్వకపోవడాన్ని ప్రతిపక్షాలు తప్పుబడు తున్నాయి. కేంద్ర ప్రభుత్వం అనధికారికంగా చెప్పినట్లు ఇప్పుడున్న సీట్లను 50 శాతం పెంచితే అన్ని రాష్ట్రాల్లోనూ ఆ వాటా ప్రకారం పెరుగుతాయి. అలా కాకుండా ప్రస్తుతం అందుబాటులో ఉన్న తాజా జనాభా లెక్కల ప్రకారం... అంటే 2011 జనాభా లెక్కలను ఆధారంగా చేసుకుని నియోజకవర్గాలను పునర్విభజిస్తే కుటుంబ నియంత్రణ అమలు చేసిన దక్షిణాది రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉంటుందని వాదిస్తున్నారు. ఇది ఆందోళనకరంగా కనిపిస్తోందని దక్షిణాది రాష్ట్రాల ఎంపీలు పలువురు పేర్కొంటున్నారు. మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలంటే నియోజవర్గాల పునర్విభజన చేయకతప్పదన్న అభిప్రాయాన్ని తప్పుపట్టారు. లోక్‌సభ, అసెంబ్లీల్లో ప్రస్తుతం ఉన్న స్థానాల సంఖ్యకు అనుగుణం గానే మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలని డిమాండు చేశారు. ఈ అంశం పై విస్తృతంగా చర్చలు జరపాలని ప్రతి ఒక్కరూ కోరుతున్నారు. ఇందుకు సంబంధించిన బిల్లు ముసాయిదా ప్రతులను ఇంతవరకు ఎంపీలకు ఇవ్వక పోవడాన్ని, ప్రజలకు అందుబాటులోకి తీసుకురాకపోవడాన్ని ప్రశ్నించారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలంటే లోక్‌సభలో ప్రస్తుతం ఉన్న సీట్లను 543 నుంచి 850 వరకు పెంచాల్సిన అవసరం ఏముందని నిలదీస్తున్నారు. లోక్‌సభ సీట్లను 850కి పెంచితే అది ప్రపంచంలోనే అతి భారీ చట్ట సభ అవుతుందని అన్నారు. అది సభాకార్యకలాపాల నిర్వహణపై ప్రభావం చూపుతుందని తెలిపారు. గతంలో సభ ఏడాదిలో 150 రోజుల పాటు సభ జరిగేదని ఇప్పుడు 55 రోజులపాటు కూడా జరగడం లేదని గుర్తు చేశారు. రిజర్వేషన్లలో ఓబీసీలకు ఉప కోటా లేకపోవడాన్ని కొందరు ప్రశ్నించారు. మహిళా రిజర్వేషన్లలో కూడా రిజర్వేషన్ల గురించి అప్పుడే చర్చ మొదలయ్యింది. మొత్తంగా ఈ విషయంలో పార్లమెంటులో చర్చ జరిగితే తప్ప సరైన సమాధానం రాదు. అయితే 2011 జనాభా లెక్కల ప్రకారం అయితే పునర్విభజన పక్కన పెట్టాలని అంటున్నారు.

# మార్కెట్ యార్డ్‌ల అభివృద్ధికి కట్టుదిట్టమైన చర్యలు

-మొదటిపేజీ తరువాయి

తెలంగాణలో వ్యవసాయ మార్కెట్ యార్డ్‌ల అభివృద్ధి, పారదర్శకతపై కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోంది. ఈ మేరకు మార్కెటింగ్, మార్క్‌ఫెడ్ అధికారులతో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమగ్ర సమీక్షా సమావేశం నిర్వహించారు. మార్కెట్ యార్డ్‌ల అభివృద్ధి పనుల పురోగతి, రైతులకు అందుతున్న సౌకర్యాలపై ఆయన అధికారులతో చర్చించారు. గత రెండు సంవత్సరాల్లో మొత్తం రూ.568.50 కోట్ల వ్యయంతో 630 అభివృద్ధి పనులు మంజూరు చేసినట్లు మంత్రికి అధికారులు వెల్లడించారు. ఇందులో రూ.128 కోట్లతో 113 పనులు పూర్తయ్యాయని నివేదిక సమర్పించారు. మిగిలిన పనులను నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేయాలని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు. ప్రతి పనికి టైమ్‌లైన్ నిర్ణయించి వేగంగా ముందుకు తీసుకెళ్లాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. మార్కెట్ యార్డుల్లో 'జీరో బిజినెస్' అంశంపై మంత్రి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యాపారం చేయకుండా లైసెన్సులు కొనసాగిస్తున్న ట్రేడర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని, వారి లైసెన్సులను రద్దు చేయాలని ఆదేశించారు. అలాంటి వారికి సహకరించే అధికారులపై క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. అభివృద్ధి పనుల పర్యవేక్షణ కోసం ప్రత్యేక డ్యాష్‌బోర్డ్ ఏర్పాటు చేయాలని మంత్రి సూచించారు. రైతులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, పంట ఉత్పత్తుల రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు తుమ్మల. గడ్డిఅన్నారం మార్కెట్‌లో 'స్మార్ట్ మార్కెట్ యార్డ్' అమలు చేయాలని, డిజిటలైజేషన్ ద్వారా జీరో బిజినెస్ సమస్యను తగ్గించాలని నిర్ణయించారు. కోహెడ మార్కెట్ అభివృద్ధి పనులకు త్వరలో టెండర్లు పిలవనున్నట్లు ఆయన తెలిపారు. విద్యుత్ ఖర్చు తగ్గింపుపైనా మంత్రి దృష్టి సారించారు. మార్కెట్ యార్డుల్లో సోలార్ రూఫ్‌టాప్ ప్రాజెక్టులను వేగవంతం చేసి, జులై చివరి నాటికి విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించాలని అన్నారు. వ్యవసాయ కొనుగోళ్ల విషయానికి వస్తే.. ఖరీఫ్ సీజన్‌లో పత్తి కొనుగోళ్లు పూర్తయ్యాయని అధికారులు తెలిపారు. ప్రస్తుతం మార్కెట్లకు మిర్చి అధికంగా వస్తోందని పేర్కొన్నారు. మరోవైపు ధాన్యం కొనుగోళ్లకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. టార్పాలిన్లు, తేమ కొలమానాలు, డ్రైయర్లు సిద్ధంగా ఉంచాలని సూచించారు. మొక్కజొన్న కొనుగోళ్లలోనూ రైతులకు పూర్తి రక్షణ కల్పిస్తామని మంత్రి భరోసా ఇచ్చారు. అలాగే రైతుల ఖాతాలకు నేరుగా చెల్లింపులు చేస్తామని స్పష్టం చేశారు. మొత్తం మీద మార్కెట్ యార్డ్‌లను ఆధునీకరించి, రైతులకు అనుకూలంగా మార్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తుమ్మల వెల్లడించారు.

# అమెరికా ఆర్థిక వ్యవస్థలో వసలదారుల కీలక భూమిక

-మొదటిపేజీ తరువాయి

అమెరికా ఆర్థికవ్యవస్థలో వలసదారులు కీలక పాత్ర పోషిస్తున్నారని అమెరికా ఉపాధ్యక్షుడు జేడీవాన్స్ అన్నారు. అదే సమయంలో ఇమిగ్రేషన్ ప్రోగ్రామ్స్‌పై కఠిన నియంత్రణ నూ సమర్థించారు. అమెరికా పౌరసత్వం పొందడం అంటే ఈ దేశ ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇవ్వడమేనని వాన్స్ స్పష్టంచేశారు. హెచ్–1బీ వ్యవస్థలో మోసాలు జరుగుతున్నాయని భావిస్తున్నట్లు చెప్పారు. నేను భారత్ నుంచి వలస వచ్చిన కుటుంబానికి చెందిన అమ్మాయిని వివాహం చేసుకున్నాను. నాకు నా అత్తమామలంటే చాలా ఇష్టం. వారు గొప్ప వ్యక్తులు. యూఎస్‌కు వారు ఎంతో సేవ చేశారు. భారత్ నుంచి వచ్చి ఇక్కడ చదువుకొని, ఈ దేశ పౌరుడిగా మారిన మా మామగారు.. అమెరికా ప్రయోజనాల కోసమే పాటుపడ్డారని వ్యాఖ్యానించారు. భారత మూలాలున్న తన అత్తింటి కుటుంబంపై జేడీవాన్స్ ప్రశంసలు కురిపించారు. అమెరికాను సుసంపన్నం చేయడంలో, ఈ దేశ ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇవ్వడంలో వారు ఒక నిదర్శనంగా నిలిచారన్నారు. జార్జియా యూనివర్సిటీలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ.. హెచ్–1బీ వీసాలపై అమెరికాలో నివసిస్తున్నవారు గ్రీన్‌కార్డ్ కోసం సుదీర్ఘకాలం వేచి చూడాల్సి వస్తోందంటూ భారత సంతతి వ్యక్తి ఒకరు అడిగిన ప్రశ్నకు ఆయన పైవిధంగా బదులిచ్చారు. ఉషా చిలుకూరి అమెరికాలో కాలిఫోర్నియాలోని శాండియాగో ప్రాంతంలో పుట్టి పెరిగిన తెలుగమ్మాయి. ఆమె పూర్వీకులది ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా జిల్లా పామర్రుకి దగ్గర్లోని ఓ కుగ్రామం. తల్లిదండ్రులు రాధాకృష్ణ, లక్ష్మి 1980ల్లోనే అమెరికా వలస వెళ్లారు. వీళ్ల ముగ్గురు సంతానంలో ఉష ఒకరు. ఇరాన్‌తో చర్చల అంశంపై అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ కీలక వ్యాఖ్యలు చేశారు. రెండు దేశాల మధ్య ఉన్న అపనమ్మకం రాత్రికి రాత్రి పోయేది కాదని అన్నారు. ఇరాన్ ప్రతినిధులు ఒప్పందం కుదరాలని కోరుకుంటున్నారని పేర్కొన్నారు. పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్ వేదికగా రాబోయే రెండు రోజుల్లోనే ఈ సంప్రదింపులు జరగొచ్చని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన సంగతి తెలిసిందే. వాషింగ్టన్–టెహ్రాన్ మధ్య కాల్పుల విరమణ అంగీకారం గడువు ఈనెల 21తో ముగియనుంది. ఆలోపే చర్చల ద్వారా శాశ్వత శాంతి ఒప్పందం కుదుర్చుకోవాలని ఇరుపక్షాలు కోరుకుంటున్నట్లు తెలుస్తోంది.

## సిఎం రేవంత్ తీరు పై బిజెపి మండిపాటు

-మొదటిపేజీ తరువాయి

ఈ రెంటినీ కలపడాన్ని కుట్ర కోణంగా అభిప్రాయపడ్డారు. దీనిపై అఖిలపక్షం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రధానికి లేఖ రాశారు. అయితే రేవంత్ అభిప్రాయాలను బిజెపి నేతలు తోసిపుచ్చారు. పార్లమెంట్ అత్యున్నత వేదిక అని, అక్కడే జరగబోతోందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. రేవంత్‌కు అవగాహన లేదని బండి సంజయ్ కూడా వ్యాఖ్యానించారు. ప్రధాని నరేంద్ర మోదీకి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి రాసిన లేఖపై భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు కూడా స్పందించారు. ఈ మేరకు 'ఎక్స్'లో ఆయన పోస్ట్ చేశారు. భయాన్ని వ్యాప్తి చేయడం ఆపండి. రాజ్యాంగం లోని ఆర్టికల్ 81ను చదవండి. డీలిమిటేషన్ కేవలం జనాభాపైనే ఆధారపడదు. అవసరమైన ఇతర అంశాలను కూడా డీలిమిటేషన్ కమిషన్ పరిగణనలోకి తీసుకునే అవకాశం ఉంది. సీట్ల పెంపు కోసం ఏ ఫార్ములాను అనుసరించాలనే నిర్ణయాన్ని ఆ కమిషన్‌కే వదిలారు. అయినా ఎలాంటి కారణం లేకుండా మీరు రాజకీయాలు చేస్తున్నారు.. షేమ్ అని రామచందర్‌రావు తన పోస్ట్‌లో పేర్కొన్నారు. మహిళా రిజర్వేషన్లతో డీలిమిటేషన్‌కు ముడిపెట్టవద్దని రేవంత్ అన్నారు. లోక్‌సభ నియోజకవర్గాల పెంపుపై అఖిలపక్ష భేటీ నిర్వహించాలని కోరారు. కీలక నిర్ణయాల్లో రాష్ట్రాలు, రాజకీయ పార్టీల అభిప్రాయాలు తీసుకోవాలి. డీలిమిటేషన్‌పై అన్ని రాష్ట్రాలు, రాజకీయపార్టీల ఏకాభిప్రాయం సాధించాలి. నియోజకవర్గాల పెంపులో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేయొద్దు. జాతీయస్థాయిలో విస్తృత అభిప్రాయ సేకరణ తర్వాతే డీలిమిటేషన్ చేయాలని రేవంత్ విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో రామచందర్‌రావు స్పందిస్తూ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఇలాంటి అనుమానాలతు, వ్యాఖ్యలతో ఉత్తరాది, దక్షిణ్యాది మధ్య విభేదాలు సృష్టించవద్దని కిషన్ రెడ్డి అన్నారు.

## మహిళా రిజర్వేషన్ బిల్లు, డీలిమిటేషన్ బిల్లుల పై కేసీఆర్ నిర్ణయం ఇదీ

-మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా దేశ, రాష్ట్ర రాజకీయాల పై వారి మధ్య చర్చ జరిగింది. మహిళా రిజర్వేషన్ బిల్లుకు బీఆర్ఎస్ నుంచి సంపూర్ణ మద్దతు ఉంటుందని, కానీ నియోజకవర్గాల పునర్విభజన బిల్లు విషయానికి వస్తే మాత్రం దక్షిణాది రాష్ట్రాల ప్రయోజనాల విషయంలో రాజీపడే ప్రసక్తి లేదని అన్నారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లుకు బీఆర్ఎస్ పూర్తి మద్దతు తెలుపుతుందని కేసీఆర్ ప్రకటించారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడే అసెంబ్లీలో మహిళా రిజర్వేషన్ బిల్లు కోసం తీర్మానం చేశామని గుర్తు చేశారు. ఈ బిల్లుకు రాజ్యసభలో బీఆర్ఎస్ ఎంపీలు మద్దతు పలుకుతారని తెలిపారు. అదే సమయంలో నియోజకవర్గాల పునర్విభజన బిల్లుపై కేసీఆర్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరిగేలా బిల్లు ఉంటే అంగీకరించేది లేదని స్పష్టం చేశారు. ప్రస్తుతం లోక్ సభలో దక్షిణాది రాష్ట్రాలకు 24 శాతం సీట్లు ఉన్నాయని గుర్తు చేశారు. పునర్విభజన తర్వాత ఈ శాతం ఏమాత్రం తగ్గకూడదని సూచించారు. 2011 జనాభా లెక్కల ప్రకారం డీలిమిటేషన్ జరిగితే జనాభా నియంత్రణ పాటించిన దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని హెచ్చరించారు. బిల్లులోని ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత నియోజకవర్గాల పునర్విభజన బిల్లుపై పార్టీ తుది నిర్ణయం తీసుకుంటుందని కేసీఆర్ తెలిపారు. అంతవరకు మనం తొందరపడకూడదని పార్టీ నాయకులకు సూచించారు. ఈ నెల 20న జగిత్యాలలో నిర్వహించనున్న బహిరంగ సభ, ఏప్రిల్ 27న పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు.

# విస్సంపల్లిలో జ్యోతిబాపూలే -- అంబేద్కర్ విగ్రహాల ఆవిష్కరణ ఘనంగా

**మహబూబాబాద్, ఏప్రిల్ 15 (తెలంగాణ పత్రిక ప్రతినిధి):**

మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరు మండలం విస్సంపల్లి గ్రామంలో మహాత్మ జ్యోతిబాపూలే, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ పెద్ద మక్క అంజన్న గౌడ్ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథులుగా జస్టిస్ చంద్రకుమార్, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ, భరత్ భూషణ్, స్థానిక ఎమ్మెల్యే రామచంద్ర నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన వారు, జ్యోతిబాపూలే -- అంబేద్కర్ ఆశయాలు సమాజంలో సమానత్వం, విద్యాభివృద్ధి, సామాజిక న్యాయం సాధనకు మార్గదర్శకాలని పేర్కొన్నారు. ప్రతి ఇంటి నుంచి ప్రజలు తమ వంతు సహకారం అందించి విగ్రహాల ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపారు. గ్రామ ప్రజల ఐక్యతతో ఈ కార్యక్రమం నిర్వహించడం ఆదర్శంగా నిలిచిందన్నారు.ఎమ్మెల్యే రామచంద్ర నాయక్ మాట్లాడుతూ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని, సమాజ అభివృద్ధికి అందరూ కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే జ్యోతిబాపూలే చూపిన విద్యా మార్గాన్ని అనుసరించి ప్రతి ఒక్కరు చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని పిలుపునిచ్చారు. జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర బాధ్యుడు లింగంపల్లి



దయానంద్ మాట్లాడుతూ, విద్యనే నిజమైన ఆయుధమని, ప్రతి విద్యార్థి చదువుపై దృష్టి పెట్టినప్పుడే కుటుంబాలు ఆర్థికంగా బలపడతాయని అన్నారు.డి. ఈ. కంచనపల్లి ఉపేందర్ మాట్లాడుతూ, గ్రామంలోని యువత సన్మార్గంలో నడవడానికి పెద్దలు సహకరించాలని, ఆర్థిక ఇబ్బందులు ఎదురైతే గ్రామంలోనే ఎదిగిన వారు తోడ్పాటు అందించడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు.గ్రామ అభివృద్ధి కోసం ఎన్నో కష్టాలు పడిన మక్క అంజన్న గౌడ్ మాట్లాడుతూ, గ్రామ యువతకు ఎలాంటి ఇబ్బందులు వచ్చినా తమ సహాయం ఎప్పుడూ ఉంటుందని, గ్రామాన్ని దేశ స్థాయిలోనే కాక ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందేలా చేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అతిథులు విస్సంపల్లి గ్రామ ప్రజల ఐక్యతను కొనియాడుతూ,



ఇలాంటి కార్యక్రమాలు ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. జయంతులు, వర్ధంతులు మాత్రమే కాకుండా ప్రతిరోజూ మహనీయుల ఆలోచనలను ఆచరణలో పెట్టాలని సూచించారు. కార్యక్రమంలో పగిండ్ల లక్ష్మయ్య, సర్పంచ్ మానుపాటి కర్ణ, కోలా జనార్ధన్, చాగంటి శ్రీనివాస్, రమేష్, హరీష్, రాములు, వెంకన్న, చైతన్య, నరేష్, శరత్, ప్రశాంత్, కంచనపల్లి బిక్షం తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానంతరం చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు హాజరైన వారిని ఆకట్టుకున్నాయి.

# విద్యార్థుల్లో రహదారి భద్రతపై అవగాహన

**-కుటుంబ సభ్యులకు రోడ్డు భద్రత పట్ల అవగాహన పెంచండి**
**-విద్యార్థులకు పలు సూచనలు చేసిన సిఐ సంతోష్**

**ఆత్మకూరు: ఏప్రిల్ 15, (తెలంగాణ పత్రిక):**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం "అరైవ్ అలైవ్" రహదారి భద్రత ప్రచారంలో భాగంగా బుధవారం ఆత్మకూరు పోలీసులు పాఠశాల విద్యార్థులకు రహదారి భద్రతపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమాన్ని ఆత్మకూరు పోలీస్ స్టేషన్ అధికారి సిఐ సంతోష్ ఆధ్వర్యంలో, ఎస్సై తిరుపతి , పోలీసు సిబ్బంది కలిసి తిర్మలగిరి కస్తూర్బా పాఠశాల, అక్కంపేట పాఠశాల, ఆత్మకూరు



పాఠశాలల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కుటుంబ సభ్యులతో రోడ్డు భద్రత పట్ల అవగాహన పెంపొందించాలని సూచించారు. సుమారు 300 మంది విద్యార్థులు పాల్గొనగా ట్రాఫిక్ నియమాలు పాటించడం, హెల్మెట్



ధరించడం, సీట్ బెల్ట్ వినియోగం వంటి అంశాలపై అవగాహన కల్పించి, విద్యార్థులతో రహదారి భద్రత ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతి నిర్వహణపై విమర్శలు

**-ఐకమత్యంతో రాజ్యాంగ రక్షణకు పిలుపు**

**కొత్తగూడెం, ఏప్రిల్ 14: (తెలంగాణ పత్రిక)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో నిర్వహించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకల నిర్వహణపై రాజ్యాంగ హక్కుల రక్షణ సమితి కన్వీనర్ మల్లెల రామనాథం స్పందించారు. అంబేద్కర్ జయంతి ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించడం ఆయన విశ్వవ్యాప్త నాయకత్వాన్ని సూచిస్తుందని, ఆయన ఒకే వర్గానికి పరిమితమైన నాయకుడు కాదని పేర్కొన్నారు. జయంతి కమిటీని కేవలం ఒకే వర్గానికి పరిమితం చేయడం, వేదికను కూడా అదే వర్గానికి చెందిన వారితో నింపడం ద్వారా సమాజానికి సరైన సందేశం వెళ్లడం లేదని ఆయన అభిప్రాయపడ్డారు. అంబేద్కర్ స్థాయిని పెంచేలా కాకుండా తగ్గించే విధంగా కార్యక్రమాలు జరుగుతున్నాయా అన్న ప్రశ్నను లేవనెత్తారు. ఇక అదే సమయంలో వేదికపై వివిధ ఉపవర్గాల మధ్య విమర్శలు చేసుకోవడం సమాజానికి తగిన సందేశం కాదని, సామాజిక చైతన్యం అవసరమని సూచించారు. అంబేద్కర్ ఆలోచనలను ఆచరణలో పెట్టకుండా కేవలం జయంతులు, వర్ధంతులు నిర్వహించడం ద్వారా ఆత్మగౌరవం పెరగదని తెలిపారు. విగ్రహాల ఏర్పాటు మాత్రమే కాకుండా, ఆయన సిద్ధాంతాలను అమలు చేయడం ముఖ్యం అని పేర్కొంటూ, దేశంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం ఎప్పుడు సాధ్యమవుతుందనే అంశాన్ని ప్రశ్నించారు. ప్రస్తుతం భారత రాజ్యాంగంపై దాడులు జరుగుతున్నాయని, ఈ పరిస్థితుల్లో ఐకమత్యంతో ముందుకు రావాల్సిన అవసరం ఉందని, రాజ్యాంగ రక్షణ కోసం ప్రజలు చైతన్యంతో పని చేయాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ ఆలోచనలకు గౌరవం




ఉన్న ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకొని రాజ్యాంగ పరిరక్షణలో భాగస్వాములు కావాలని మల్లెల రామనాథం కోరారు.

# ఇంటర్‌లో ప్రతిభ చూపిన 'ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు శుభాకాంక్షలు

**-ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి**
**-మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది**

**తెలంగాణ పత్రిక, సూర్యాపేట, ఏప్రిల్ 15**

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పనపై జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి భాను నాయక్ గారితో కలిసి కళాశాల ప్రిన్సిపాల్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వోత్తమ్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మౌలిక వసతుల కల్పనకు నిధులు మంజూరు చేయించి, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తిస్థాయిలో సౌకర్యాల కల్పనకు చర్యలు కృషి చేస్తానని తెలిపారు. తాగునీరు, మూత్రశాలలు, మరుగుదొడ్లు, గదుల్లో విద్యుత్ సరఫరా, ఫ్యాన్లు, భవనాలు, బెంచీలు, ఇతర ఫర్నీచర్, అవసరమైన



జాబితాను సిద్ధం చేసి అందజేయాలని సూచించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలోనే ఉచితంగా నాణ్యమైన ఇంటర్మీడియట్ విద్య అందుతుందని, అనుభవజ్ఞులైన అధ్యాపకులు, అత్యంత ఆధునికమైన లాబరేటరీలతో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ఫలితాలలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో తాటి ఉదయశ్రీ 980/1000, ద్వితీయ సంవత్సరం ఒకేషనల్ ఎల్ఎండి టీ(L M&DT) దరావత్ సరిత 984/1000, ప్రథమ సంవత్సరంలోబైపిసి జనగాం శ్రీకర్ 431/440, హెచ్ ఈ సి (HEC)అమతుల్ రకుల్ షరియా 465/500 మార్కులు సాధించినందుకు విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పెరుమళ్ల యాదయ్య, మున్సిపల్ కౌన్సిలర్లు కొనతం రాజేష్ రెడ్డి, కొండపల్లి దిలీప్ రెడ్డి, గుణగంటి హేమ సతీష్, కళాశాల లెక్చరర్లు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గాలికుంటు టీకాల శిబిరాన్ని ప్రారంభించిన సర్పంచ్ పుట్ట శ్రీధర్



**కోటగిరి తెలంగాణ పత్రిక ఏప్రిల్ 15.**

కోటగిరి మండలంలోని బస్వాపూర్ అడ్కాస్ పల్లి గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కార్యక్రమంలో భాగంగా గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల శిబిరాన్ని స్థానిక సర్పంచ్ పుట్ట శ్రీధర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమం సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... పశువుల పెంపకం దారులు ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల పంపిణీ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పశువులకు ఉచితంగా టీకాలను మందులను రాష్ట్ర ప్రభుత్వం తరపున పంపిణీ చేస్తున్నారని తెలిపారు. గ్రామంలో ఉన్న పశువు పెంపకందారులు పశు వులకు టీకాలను తప్పకుండా వేయించాలన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పుట్ట శ్రీధర్ రామక్రిష్ణ అధికారులు.. సిబ్బంది సుధీర్ గౌడ్ అటెండర్లు భూమేష్ భాస్కర్ సతీష్ గోపాలమిత్ర గాయక్వాడ్ రాము పశు పెంపకందారులు గైని సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలపై అలసత్వం ఎందుకు

**-బీఆర్ఎస్ సమన్వయ కమిటీ సభ్యులు కొమ్రే వార్ కిరణ్ కుమార్**



**ముథోల్: 15ఏప్రిల్(తెలంగాణ పత్రిక)**

ప్రభుత్వం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలపై అలసత్వం ఎందుకు వహిస్తుందని బీఆర్ఎస్ సమన్వయ కమిటీ సభ్యులు కొమ్రే వార్ కిరణ్ కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని ఆయా గ్రామాల్లో ఆయన పర్యటించి గోదాములను పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం మొక్కజొన్న పంట చేతికి వచ్చి పక్షం రోజులు గడుస్తున్న కేంద్రాలను ప్రారంభించకపోవడం విడ్డూరమన్నారు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభించక పోవడంతో రైతులు పంటను దళారులకు అన్ని తీవ్ర నష్ట పోతున్నారన్నారు. బీఆర్ఎస్ హయంలో రైతులకు ఎంతో అండగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతులను మాయమాటలు చెప్పి మోసం చేస్తుందని పేర్కొన్నారు. వెంటనే మొక్క జొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వానికి హెచ్చరించారు. ఆయన వెంట నిగ్వ మాజీ ఎంపీటీసీ దేవి దాస్, నాయకులు కోర్వ శ్యాం, కన్నోల్ల అంజయ్య, గణపతి జాదవ్, వినోద్, భోజన్న తో పాటు తదితరులున్నారు.

## వెన్నంపల్లి గ్రామంలోని పలు వ్యవసాయ భూములను పరిశీలించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**-భూ సమస్యల పరిష్కార దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలి .**



**పెద్దపల్లి , ప్రతినిధి ఏప్రిల్ 15 ( తెలంగాణ పత్రిక )**

భూ సమస్యల పరిష్కార దిశగా చర్యలు అధికారులు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కాల్వ శ్రీరాంపూర్ మండలం వెన్నంపల్లి గ్రామంలో పలు వ్యవసాయ భూములను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ. భూభారతి లోని ఆన్లైన్ పెండింగ్ లు త్వరతి గతిన పూర్తి చేసి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట తహసీల్దార్ రాముడు ,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్ లే కీలకం

**ముథోల్: 15ఏప్రిల్(తెలంగాణ పత్రిక)**

గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్ లే కీలకమని ముథోల్ నియోజకవర్గ బీఆర్ఎస్ సమన్వయ కమిటీ సభ్యులు కొమ్రే వార్ కిరణ్ కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని



ఇటీవల నూతనంగా ఎన్నికైన సర్పంచులు అష్ట, బోరిగాం, బ్రహ్మన్ గాం, గన్నోర రావుల లావణ్య -శ్రీనివాస్, కల్లెడ కిష్టయ్య, మహేందర్ రెడ్డి, రాకేశ్ లను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందేలా కృషి చేయాలని అన్నారు. అనంతరం కిరణ్ కుమార్ ను సర్పంచ్లు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట నిగ్వ మాజీ ఎంపీటీసీ దేవి దాస్, నాయకులు కోర్వ శ్యాం, కన్నో ల్ల అంజయ్య, గణపతి జాదవ్, వినోద్, భోజన్న తో పాటు తదితరులున్నారు.

## ప్రతిభ కనబర్చిన కేజీబీవీ విద్యార్థులకు జిల్లా కలెక్టర్ అభినందన



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 15, తెలంగాణ పత్రిక

ఇంటర్మీడియట్ పరీక్షల్లో ప్రతిభ కనబర్చిన జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)విద్యార్థులను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ బుధవారం అభినందించారు. ఇంటర్మీడియట్ మొదటి, రెండవ సంవత్సరం ఫలితాలు విడుదల కాగా, జిల్లాలోని ప్రథమ సంవత్సరంలో సిరిసిల్ల కేజీబీవీ బీపీసీలో కీర్తన 436/440, ముస్తాబాద్ కేజీబీవీ ఎంపీసీలో బీ మమత 466/470, రుద్రంగి కేజీబీవీ ఎంపీసీలో జీ మమత 466/470 మార్కులు సాధించారు. తంగళ్లపల్లి కేజీబీవీ ఎంపీ హెచ్ డబ్ల్యూలో ఎల్ శృతికి490 /500, వేములవాడ కేజీబీవీ ఏఐఎంఎల్ లో అక్షిత 486/500, ముస్తాబాద్ కేజీబీవీలో జీ శ్యామల ఎంపీసీలో 984/1000 మార్కులు సాధించిన సందర్భంగా ఆ విద్యార్థులు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ ను కలువగా, వారిని అభినందించారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు నిర్ణయించుకొని పట్టుదలతో కృషి చేస్తే విజయాన్ని సాధించడం సాధ్యమవుతుందని ఆమె సూచించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, జీసీడీఓ పద్మజ, స్పెషల్ ఆఫీసర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 17న పెద్దపల్లిలో భారీ ఉద్యోగ మేళా నిర్వహణ: జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్– 15 ( తెలంగాణ పత్రిక )



నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో ఈ నెల 17 ఏప్రిల్ 2026న పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ప్రత్యేక జాబ్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. టాస్క్ రీజినల్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించబడే ఈ డ్రైవ్‌లో ప్రముఖ కంపెనీలు పాల్గొని అభ్యర్థులను ఎంపిక చేయనున్నాయని, ఈ నెల 17న శుక్రవారం ఉదయం 10:00 గంటల నుంచి పెద్దపల్లి టాస్క్ రీజినల్ సెంటర్, పెద్దపల్లి బస్టాండ్ సమీపంలో గల టాస్క్ సెంటర్ లో డిప్లొమా,ఐటీఐ,ఎంబీఏ పూర్తి చేసిన విద్యార్థులు ఉద్యోగాలకు అర్హులని, ఈ డ్రైవ్‌లో ఏజే సొల్యూషన్, వార్కస్ ఈవీ మోటార్స్), మెగా ఇంజనీరింగ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ వంటి ప్రతిష్టాత్మక సంస్థల ప్రతినిధులు పాల్గొని, ఇంటర్వ్యూల నిర్వహించి అభ్యర్థులను ఎంపిక చేస్తారని కలెక్టర్ తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ వెంట రెండు సెట్ల లేటెస్ట్ రెజ్యూమ్, అభ్యర్థులు తప్పనిసరిగా ఫార్మల్ డ్రస్‌లో ఇంటర్వ్యూకు హాజరు కావాలని, నిర్ణీత సమయం కంటే ముందుగానే వేదికకు చేరుకోవాలని, జిల్లాలోని అర్హత కలిగిన యువతీ, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉత్తమ కంపెనీలలో ఉద్యోగాలు పొందాలని, మరిన్ని వివరాల కోసం పెద్దపల్లిలోని టాస్క్ రీజినల్ సెంటర్‌లో సంప్రదించాలని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## చండూరు మున్సిపాలిలో కో-ఆప్షన్ సభ్యులను ఎన్నుకున్నారు



చండూరు తెలంగాణ పత్రిక ఏప్రిల్ 15

చండూరు మున్సిపాలిటీ కార్యాలయము నందు కో–ఆప్షన్ ఎన్నిక నిర్వహించడం జరిగింది. మున్సిపల్ శాఖపై ప్రత్యేక అవగాహన అనుభవం కలిగిన సభ్యులుగా మొగుదల సత్తమ్మ,కల్లెట్ల చంద్రకళ , కో–ఆప్షన్ సభ్యులుగా ఎన్నికయ్యారు. అలాగే, మైనారిటీ వర్గాల ప్రతినిధులుగా షేక్ ఖలీల్, మహమ్మద్ సలీమా, కో–ఆప్షన్ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల ప్రక్రియ మున్సిపల్ అధికారుల పర్యవేక్షణలో పారదర్శకంగా, నియమ నిబంధనలకు అనుగుణంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి ఎన్నిలలో గౌరవ చైర్‌పర్సన్, మున్సిపల్ కమీషనర్ , వైస్ చైర్‌పర్సన్ మరియు కౌన్సిలర్లు కో–ఆప్షన్ సభ్యులుగా ఎన్నికైన వారికి అభినందనలు తెలియజేశారు. ఈ సమావేశానికి చైర్ పర్సన్ కోడి శ్రీనివాసులు, వైస్ చైర్ పర్సన్ భూతరాజు దశరథ, కౌన్సిల్ సభ్యులు ఋషిపాక వాసు, జెల్ల ధనమ్మ, కోడి సుష్మవెంకన్న, కలిమికొండ పారిజాత, కటకం రమేష్, సభ్యులు పాల్గొన్నారు.

# హిందూ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

**-హిందూ బంధువులంతా కుటుంబ సమేతంగా పాల్గొనాలి**
**-హిందూ సమ్మేళన సమితి అధ్యక్షులు టింగిలికారీ సత్యనారాయణ**

ఆత్మకూరు: ఏప్రిల్ 15 (తెలంగాణ పత్రిక):




మండల కేంద్రంలోని శ్రీ వేణుగోపాలస్వామి ఆలయం ప్రాంగణంలో శుక్రవారం సాయంత్రం నిర్వహించనున్న హిందూ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని హిందూ సమ్మేళన సమితి అధ్యక్షుడు టింగిలికారీ సత్యనారాయణ కోరారు. ఈ మేరకు ఆయన బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు.హిందూ సమాజంలో ఐక్యత, సంస్కృతి పరిరక్షణ మరియు ధార్మిక చైతన్యాన్ని పెంపొందించే లక్ష్యంతో ఈ సమ్మేళనాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి ఆధ్యాత్మిక ప్రముఖులు, సామాజిక నాయకులు హాజరవుతారని పేర్కొన్నారు. ఈ సమ్మేళనానికి పురాణపీఠం అనంతసాహితీ ఆశ్రమం నుండి స్వామి అనంతానంద భారతి ముఖ్య అతిథిగా పాల్గొననున్నారు. అలాగే రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ తెలంగాణ సహ ప్రాంత ప్రచారక్ ప్రభు కుమార్, సీనియర్ జర్నలిస్ట్ సెన్సార్ బోర్డ్ సభ్యురాలు దేవిక తదితరులు పాల్గొని ప్రసంగించనున్నట్లు తెలిపారు.హిందూ సమ్మేళనం ద్వారా సమాజంలో ధార్మిక విలువలు, సాంప్రదాయాలు, ఐక్యత భావన బలోపేతం అవుతాయని నిర్వాహకులు తెలిపారు. మండల కేంద్రంతో పాటు కామారం, చౌల్లపెల్లి, నీరుకుళ్ల, పెంచికలపేట గ్రామాల నుండి హిందూ బంధువులందరూ కుటుంబ సమేతంగా భారీ సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టింగిలికారీ సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు.

# గ్రామీణ క్రీడాకారులను వెలికితీసేందుకే 'కేసీఆర్ కప్' టోర్నీ

**-బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగన్న**

ఇల్లంతకుంట ఏప్రిల్ 15 తెలంగాణ పత్రిక




ఇల్లంతకుంట మండలంలో నిర్వహిస్తున్న 'కేసీఆర్ కప్' క్రికెట్ టోర్నీని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగన్న పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి క్రీడాకారుడు క్రీడాస్ఫూర్తితో ఆడాలని సూచించారు.బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవాల సందర్భంగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు, మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ నాయకత్వంలో ఈ టోర్నీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముస్కాన్‌పేట శివారులోని సింగిరెడ్డి వీరారెడ్డి వ్యవసాయ భూమిలో గాలిపల్లి--ఇల్లంతకుంట గ్రామాల మధ్య జరుగుతున్న మ్యాచ్‌లను జడ్పీ మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, మండల అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి, సెస్ డైరెక్టర్ మళ్లుగారి రవీందర్ రెడ్డి తదితరులతో కలిసి మూడవ రోజు ప్రారంభించారు.ఈ సందర్భంగా తోట ఆగన్న మాట్లాడుతూ, ఆటల్లో గెలుపోటములు సహజమని, ప్రతి ఒక్కరూ క్రీడాస్ఫూర్తితో పోటీపడాలని పేర్కొన్నారు. ఇల్లంతకుంట మండలంలోని 14 ఎంపీటీసీ పరిధి నుంచి 14 జట్లను ఎంపిక చేసినట్లు తెలిపారు.క్రీడామైదానంలో అవసరమైన అన్ని సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ టోర్నీలో ప్రథమ బహుమతి రూ. 50,000, ద్వితీయ బహుమతి రూ. 20,000గా నిర్ణయించినట్లు వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం చేపట్టినట్లు పేర్కొన్నారు. మండల స్థాయి పోటీలు పూర్తయ్యాక గెలుపొందిన జట్టు జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొనేందుకు పంపబడుతుందని తెలిపారు.జిల్లా స్థాయి పోటీల్లో ప్రతి లీగ్ మ్యాచ్‌లో కేటీఆర్ పాల్గొనే అవకాశం ఉందని చెప్పారు. జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి రూ. 2,00,000, ద్వితీయ బహుమతి రూ. 1,00,000గా ఉండనున్నట్లు తెలిపారు. గ్రామీణ యువత ఎలాంటి ఆటంకాలు లేకుండా క్రీడల్లో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# సాగునీటి విడుదలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**-8వ విడతగా ఏప్రిల్ 15 నుండి 5 రోజుల పాటు నీటి సరఫరా**
**-జిల్లా నీటిపారుదల శాఖ అధికారి శ్రీనివాస్**

పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ 15 ( తెలంగాణ పత్రిక )



తెలంగాణ ప్రభుత్వ నీటి పారుదల, ఆయకట్టు అభివృద్ధి శాఖ ఆదేశాల మేరకు, పెద్దపల్లి జిల్లా పరిధిలోని శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ కాకతీయ కాలువ ద్వారా డి–83, డి–86 కాలువలకు సాగునీటిని విడుదల చేసినట్లు జిల్లా నీటిపారుదల శాఖ అధికారి శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.?యాసంగి సీజన్‌కు సంబంధించి ఇది చివరి విడత 8వ విడత నీటి విడుదల ఏప్రిల్ 15 నుండి వరుసగా 5 రోజుల పాటు సాగునీరు అందిస్తామని, వివిధ మండలాల రైతుల విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకుని, ముఖ్యంగా మొక్కజొన్న , ఆలస్యంగా వేసిన వరి పంటలను కాపాడేందుకు ఈ తడిని విడుదల చేయడం జరుగుతుందని, మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు,చీఫ్ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణరావు, రామగుండం శాసనసభ్యులు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష రైతుల అవసరాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, నీటి విడుదల కోసం ప్రత్యేక కృషి చేశారని తెలిపారు.?సాగునీరు కాలువల చివరి ఆయకట్టు వరకు చేరేలా ఇరిగేషన్ శాఖ సిబ్బంది నిరంతరం విధుల్లో ఉంటారని, నీటి పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పర్యవేక్షక ఇంజనీర్ ఇరిగేషన్ సర్కిల్, పెద్దపల్లి జిల్లా ఇరిగేషన్ అధికారి సమన్వయం చేసుకుంటూ, కాలువల ద్వారా విడుదల చేసిన నీటిని రైతులు పొదుపుగా, క్రమ పద్ధతిలో తమ పొలాలకు ఉపయోగించుకోవాలని, నీటి విడుదల సమయంలో క్షేత్రస్థాయి సిబ్బందికి రైతులు పూర్తిస్థాయిలో సహకరించి, పంటలను సమృద్ధిగా పండించుకోవాలని జిల్లా నీటిపారుదల శాఖ అధికారి శ్రీనివాస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# కొత్తగూడలో మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ దిష్టిబొమ్మ దహనం





**-సీతక్క పై అసత్య ప్రచారాలకు నిరసనగా మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీలు**
**-కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చిన మండల అధ్యక్షుడు వజ్జ సారయ్య**

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం ఏప్రిల్ 15 (తెలంగాణ పత్రిక ప్రతినిధి)

మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండల కేంద్రంలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్కపై సోషల్ మీడియాలో.. బహిరంగంగా జరుగుతున్న తప్పుడు ప్రచారాలను నిరసిస్తూ.. కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భం గా మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ దిష్టిబొమ్మను కాంగ్రెస్ శ్రేణులు దహనం చేసి, బిఆర్ఎస్ వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మాట్లాడుతూ.. బిఆర్ఎస్ నాయకులపై విరుచుకుపడ్డారు. 'ప్రజల మనిషిగా పేరు తెచ్చుకున్న మంత్రి సీతక్కపై, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ రెడ్ కో చైర్మన్ సతీష్ రెడ్డి, బిఆర్ఎస్ సోషల్ మీడియా ఇన్చార్జి క్రిశాంక్ కావాలనే బురద జల్లుతున్నారని, ఓటమి భయంతోనే బిఆర్ఎస్ నాయకులు ఇలాంటి నీచ రాజకీయాలకు పాల్పడుతు ఉన్నారని, ఇకనైనా తప్పుడు ప్రచారాలు మానుకోకపోతే తగిన గుణపాఠం చెబుతామని, ప్రజల్లో ఆదరణ పొందుతున్న మంత్రి సీతక్క ఇమేజ్‌ను దెబ్బతీయాలని చూస్తే ఊరుకునేది లేదని, అవసరమైతే బిఆర్ఎస్ నాయకుల ఇళ్లను ముట్టడిస్తామని, కొత్తగూడ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వజ్జ సారయ్య హెచ్చరించారు.

# రోడ్డు భద్రత వారోత్సవాల లో భాగంగా పోస్ట్ కార్డుల ద్వారా సందేశం

**-వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి ...**

వీణవంక ప్రతినిధి, ఏప్రిల్ 15( తెలంగాణ పత్రిక).

వీణవంక మండలంలో రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా, బుధవారం వీణవంక పోలీసుల ఆధ్వర్యంలో అర్రైవ్ -అలీవ్ కార్యక్రమాన్ని గన్ముకుల మోడల్ స్కూల్లో ఏర్పాటుచేసి, రోడ్డు భద్రతపై సలహాలు సూచనలు తెలియజేస్తూ, విద్యార్థులతో తమ తండ్రులకు పోస్టు కార్డుపై సందేశాన్ని రాస్తూ.. నాన్నగారు రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ, జాగ్రత్త వెళ్లి, జాగ్రత్తగా రండి, మీకోసం కుటుంబం ఎదురుచూస్తుంది నాన్న అంటూ సందేశాన్ని పోస్ట్ కార్డులపై రాస్తూ, తండ్రులకు విద్యార్థుల ద్వారా పోస్ట్ కార్డ్ సందేశాన్ని పంపడం జరిగింది. అనంతరం ఎస్సై ఆవుల తిరుపతి మాట్లాడుతూ.. ప్రతి పౌరుడు విధిగా రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ, ప్రయాణ గమ్యాన్ని సురక్షితంగా చేరాలని, ప్రయాణ సమయంలో మద్యాన్ని సేవించరాదని, హెల్మెట్ కచ్చితంగా వాడాలని, ప్రమాదం జరిగిన వెంటనే చుట్టుపక్కల ప్రజలు మానవత్వంతో స్పందించి, ప్రమాద బాధితులను కాపాడాలని సూచించారు. మన ఎదుట ఎన్నో ప్రమాదాలు జరిగినా పట్టించుకోకుండా పోవడం మానవత్వం కాదని, సమీప ఆసుపత్రికి చేర్పించి,



బాధ్యతగా మెలగాలని అన్నారు.ఈ అవగాహన కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మోయిజ్ బేగ్, ఉపాధ్యాయ బృందం, పోలీస్ సిబ్బంది, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# రహదారి భద్రతపై సిరిసిల్లలో ప్రతిజ్ఞ

**-రవాణా శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమం**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 15, తెలంగాణ పత్రిక

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక అర్రైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రవాణా శాఖ, పోలీస్ వారి ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ నేతన్న చౌరస్తా వద్ద వాహనదారులతో రహదారి భద్రతా ప్రతిజ్ఞ బుధవారం చేయడం జరిగింది.జిల్లా రవాణా అధికారి మాట్లాడుతూ....ప్రతి ఒక్కరు స్వీయ క్రమశిక్షణతో రోడ్డు ప్రమాదాలను అరికట్టవచన్నారు. రోడ్డు పై ప్రయాణం చేసే సమయాల్లో చిన్న చిన్న తప్పిదాలు మనతో పాటు ఎదుటివారి కుటుంబాలు ఇబ్బంది పడతాయని తెలిపారు. ట్రాఫిక్ నింబంధనలు ఉన్నది అందరి రక్షణ కోసమే అని, ట్రాఫిక్ రోడ్డు భద్రత నిబంధనలు పాటిస్తూ క్షేమంగా గమ్యం చేరాలని తెలిపారు. వాహనాలు నడిపే సమయంలో సీట్ బెల్ట్ తప్పని సరిగా ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, స్వీయ రక్షణార్థం హెల్మెట్ తప్పక ధరించాలని,వాహనాలు నడిపే సమయాల్లో మొబైల్ ఫోన్ వడాద్దని, తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని మైనర్ డ్రైవింగ్ చేస్తూ పట్టుబడితే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రమాదం జరిగిన తొలి గంటను "గోల్డెన్ అవర్"గా పరిగణిస్తారని ఈ సమయంలో బాధితులకు సమయానికి వైద్య సహాయం అందితే అనేక ప్రాణాలు రక్షించవచ్చని పేర్కొన్నారు.జిల్లాలో అరైవ్ అలైవ్ కార్యక్రమంలో విస్తృతంగా అవగాహన సదస్సులు నిర్వస్తున్నామని ప్రజలు వాహనదారులు ట్రాఫిక్, రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ రవాణా శాఖ, పోలీస్ వారికి సహకరించాలని విజ్ఞప్తి చేసారు.సురక్షితంగా చేసే ప్రయాణమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత సూచనలు పాటించాలన్నారు. ప్రాణాలు అమూల్యమైనవని, ప్రమాదాల నివారణను



సామాజిక బాధ్యతగా స్వీకరించాలన్నారు. ఎవరికివారు జాగ్రత్తలు తీసుకుంటే ప్రమాదాలు జరగవని, మద్యం తాగి వాహనాలను నడపవద్దని రవాణా శాఖ అధికారి లక్ష్మణ్ తెలిపారు. కార్యక్రమంలో ఆర్ టీ ఏ సభ్యుడు సంగీతం శ్రీనాథ్, డీఎస్పీ నాగేంద్ర చారి, ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, సహాయక మోటారు వాహనాల తనిఖీ అధికారి పృథ్వీ రాజ్ వర్మ, ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది వాహనదారులు పాల్గొన్నారు.

# నిబంధనలకు అనుగుణంగా ఎంపిక చేయాలి

**-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

సిరిసిల్ల, ఏప్రిల్ 15, తెలంగాణ పత్రిక

ప్రభుత్వ పథకాలకు నిబంధనలకు అనుగుణంగా అర్హులను ఎంపిక చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లా షెడ్యూల్డ్ కులాల సహకార సంఘ అభివృద్ధి సంస్థ (ఎస్సీ కార్పొరేషన్) ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధ్యక్షతన " డిస్ట్రిక్ట్ కన్సల్టేటివ్ కమిటీ" సమావేశాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, ఎస్సీ కార్పొరేషన్ ఎస్సీ యాక్షన్ ప్లాన్-2025-26 కి సంబంధించిన అంశాలు, మండలవారీగా లక్ష్యాలను కమిటీ ముందు ప్రవేశ పెట్టి వారి సంయుక్తంగా ఆమోదం పొందటం జరిగింది. అలాగే లబ్ధిదారుల ఎంపిక కోసం ఎస్సీ యాక్షన్ ప్లాన్ 2025-26 గైడ్ లైన్స్ ప్రకారంగా "మండలస్థాయి ఎంపిక కమిటీ"ని ఏర్పాటు చేశారు.ఈడీ ఎస్సీ కార్పొరేషన్ కింద వ్యవసాయ రంగం ( సోలార్ యూనివర్సల్ పంప్ కంట్రోల్), పశు పోషణ రంగం ( 2 మిల్క్ అనిమల్స్), రవాణా రంగం ఈవీ త్రీ వీలర్స్ (గూడ్స్), ఈవీ త్రీ వీలర్స్ (ప్యాసింజర్స్), ఈవీ టు వీలర్స్ పరికరాలు సబ్సిడీ పై అందుబాటులో ఉన్నాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. లబ్ధిదారుల, మండల స్థాయిలో లక్ష్యాల కేటాయింపు అన్నీ ప్రభుత్వ




నిబంధనలకు అనుగుణంగా నిర్ణీత సమయంలో చేయాలని సూచించారు.సమావేశంలో ఈడీ ఎస్సీ కార్పొరేషన్ స్వప్న, జనరల్ మేనేజర్ (జిల్లా పరిశ్రమలు) హనుమంతు, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, జిల్లా రవాణా అధికారి లక్ష్మణ్ కుమార్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ మల్లికార్జున రావు తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

**-రాయికల్ తహసీల్దార్ కార్యాలయం ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా అదనపు కలెక్టర్**

రాయికల్ మండల ఏప్రిల్ 15(తెలంగాణ పత్రిక):



జగిత్యాల జిల్లా రాయికల్ మండలం తహసిల్దార్ కార్యాలయాన్ని జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బి.ఎస్ లత ఆకస్మిక తనిఖీ చేశారు.భూ భారతికి సంబంధించిన పెండింగ్ అంశాలు, ఓటరు జాబితా సవరణ మరియు సాధాబైనామ కు సంబంధించిన అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బి. ఎస్ లతమాట్లాడుతూనూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన భూ సమస్యలపై ప్రతి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. మరియు మీసేవ సర్టిఫికెట్లను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని సర్టిఫికెట్ల ప్రజలకు అందించవలసిందిగా అధికారులకు ఆదేశించారు. జనగణన-2027 మొదటి విడతలో భాగంగా ఇండ్ల గణన విధులు అధికారులు, సిబ్బంది సమన్వయంతో సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. జనగణనకు ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లను నియమించడం జరుగుతుందని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా మొదటి విడత ఇండ్ల గణన ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు. అధికారులు, సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించాలని చెప్పారు. నివేదికలను సమయానికి సమర్పించాలన్నారు. ఈ సమావేశంలో రాయికల్ తహసీల్దార్ నాగార్జున, రెవెన్యూ సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు

-వెల్దుర్తిమండల ప్రతినిధి, ఏప్రిల్ 15 (తెలంగాణ పత్రిక):



వెల్దుర్తి మండలంలోని పలు గ్రామాల్లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వెల్దుర్తి ఆధ్వర్యంలో వెల్దుర్తి మాసాయిపేట్ మండలాలకు సంబంధించి మొత్తం గ్రామాల్లో 18 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభం చేసినట్లు పిఏసిఎస్ సీఈవో అశోక్ తెలిపారు. ఇందులో భాగంగా బుధవారం 4 గ్రామాల్లో కొనుగోలు కేంద్రం ప్రారంభించడం జరిగిందన్నారు. వెల్దుర్తి, బండపోసన్పల్లి, శెట్టిపల్లి, ఎద్దులపల్లి గ్రామాల్లోని రైతులు దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వం మద్దతు ధరను ప్రకటిస్తూ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని నాయకులు కోరారు. దాన్యంలో తేమ 17% కన్నా ఉంచకుండా చూసుకోవాలని కల్లాల వద్దనే ఆరబెట్టి శుభ్రం చేసి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని ఏఈఓ మజీద్ సూచించారు. మిగతా కేంద్రాలను కూడా దశలవారీగా ప్రారంభం చేస్తామని సొసైటీ సీఈవో అశోక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆదర్శ్ ఆర్యగూడెం సర్పంచ్ చైతన్య హనుమంత రెడ్డి సొసైటీ డైరెక్టర్ నాల చెరువు కృష్ణ గౌడ్ వెల్దుర్తి మాజీ ఎంపీటీసీ జగ్గా అశోక్ గౌడ్, ఆర్యగూడెం మాజీ సర్పంచి పాల్పంచి శేఖర్ వ్యవసాయ విస్తీర్ణ అధికారి అలీ మసీద్ సొసైటీ సీఈవో అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై విద్యార్థులచే ర్యాలీ



ముధోల్: 15ఏప్రిల్(తెలంగాణ పత్రిక)

మండలంలోని అష్ట గ్రామంలో ప్రజా పాలన -పల్లె ప్రగతి ప్రణాళికలో భాగంగా రోడ్డు భద్రతపై ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాల విద్యార్థులు గ్రామంలోని ప్రధాన విధుల గుండా బుధవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ ఆవరణలో మానవహారాన్ని ఏర్పాటు చేసి రోడ్డు భద్రతపై విద్యార్థులు, గ్రామస్తులు ప్రతిజ్ఞ చేశారు. దీంతో సర్పంచ్ రావుల లావణ్య - శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు రోడ్డు నియమ నిబంధనలు పాటించాలన్నారు. సురక్షిత ప్రయాణమే ఎంతో మేలన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి రమణారెడ్డి, ప్రధానోపాధ్యాయులు సాయిరెడ్డి, రామ్మోహన్, పంచాయతీ కార్యదర్శి గంగాధర్, మాజీ సర్పంచ్ సుకన్య రమేష్ తోపాటు ఉపాధ్యాయులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## వీణవంక జడ్పీహెచ్ఎస్ లో గ్రంథాలయ ప్రాముఖ్యతపై విద్యార్థులకు కరపత్రల పంపిణీ

**-మండల విద్యాధికారిణి శోభారాణి..**



వీణవంక ప్రతినిధి, ఏప్రిల్ 15 ( తెలంగాణ పత్రిక).

తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం లో భాగంగా, బుధవారం వీణవంక గ్రంథ పాలకురాలు కనక లక్ష్మి ఆధ్వర్యంలో మండల విద్యాధికారిణి శోభారాణి చేతుల మీదుగా విద్యార్థులకు కరపత్రాల పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. విద్యార్థులు గ్రంధాలయానికి వెళ్లి పుస్తకాలు చదువుతూ, జ్ఞానాన్ని పొందుతూ పఠాన శక్తి పెంపొందించుకోవాలని, విద్యార్థులు సెలవు దినాల్లో, ఖాళీ సమయాల్లో గ్రంథాలయం కు వెళ్తూ, అపార జ్ఞానం కలిగిన పుస్తకాలు చదువుతూ, జ్ఞానాన్ని పొందుతూ, సమాజంలో ఉపాధ్యాయుల సూచనతో, ఉన్నత స్థానంలో చేరుకొని, తల్లిదండ్రులతో దీవించబడాలన్నారు. ఈ కార్యక్రమంలో వీణవంక జడ్పిహెచ్ఎస్ ఉపాధ్యాయ బృందం, వీణవంక గ్రంథ పాలకురాలు కనక లక్ష్మి, విద్యార్థి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మాసాడి మాధవరావు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



వీణవంక ప్రతినిధి, ఏప్రిల్ 15 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండలం బేతిగల్ గ్రామంలో కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు మాసాడి మాధవ రావు, కొడుకు శ్రీధర్ రావు ఇటీవలే గుండెపోటుతో మరణించగా, బుధవారం హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వారి కుటుంబాన్ని పరమర్శించి, మృతుని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు, గ్రామ బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతి పై వెళ్లిన, డిటి నిజామొద్దీన్ ను ఘనంగా వీడ్కోలు పలికిన రెవెన్యూ అధికారులు

వీణవంక ప్రతినిధి, ఏప్రిల్ 15 ( తెలంగాణ పత్రిక)

వీణవంక మండల తహసిల్దార్ కార్యాలయంలో గత రెండు సంవత్సరాల పైగా సేవలందించిన, నాయబ్ తహసిల్దార్ నిజాముద్దీన్, ఇటీవలే తసిల్దారుగా పదోన్నతి పొంది, జగిత్యాల జిల్లాకు బదిలీ కాగా, బుధవారం వీణవంక తహసిల్దార్ కార్యాలయంలో వీడ్కోలు సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు పుష్పగుచ్ఛం అందజేస్తూ, శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. డిటి నిజామొద్దీన్ మాట్లాడుతూ.. గత రెండు ఏళ్ల పైగా, విధి నిర్వహణలో సహకరించిన ప్రజా ప్రతినిధులకు, తోటి ఉద్యోగులకు, ఆఫీస్ సిబ్బందికి, మండల ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్



# ప్రభుత్వం మక్కల కొనుగోలు కేంద్రాలను తక్షణమే ఏర్పాటు చేయాలి

**-మధ్య దళారుల చేతుల్లో రైతులు మోసపోకుండా తక్షణమే చర్యలు చేపట్టాలి**

**-గంగారం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఇర్ప సూరయ్య**

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం ఏప్రిల్15. (తెలంగాణ పత్రిక ప్రతినిధి)



మహబూబాబాద్ జిల్లా, గంగారం మండలం. యాసంగి మొక్కజొన్న పంట పూర్తయిన నేటికీ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం దురదృష్టకరం అని, గంగారం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇర్ప సూరయ్య విమర్శించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో దళారులు వారికి నచ్చిన ధరలతో గిరిజన, గిరిజనేతర రైతులను మోసం చేస్తున్నారని అన్నారు. కొనుగోలు చేసే మధ్యదళారులకు అడ్డుకట్ట వేయాలంటే ప్రభుత్వం తక్షణమే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మార్కెట్ అధికారులు వెంటనే స్పందించి మొక్కల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, గంగారం టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇర్ప సూరయ్య విజ్ఞప్తి చేస్తూనే.. డిమాండ్ చేశారు.

# నగదు పురస్కారం అందజేత



పాపన్నపేట, ప్రతినిధి ఏప్రిల్ 15:(తెలంగాణ పత్రిక)

మండల పరిధిలోని అబ్లాపూర్ గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ ఎల్లప్పను అభినందిస్తు నగదు పురస్కారాన్ని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీనివాసరావ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లాలో అత్యధిక పని దినాల కల్పన లో మొదటి 5 స్థానాల్లో ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్ మరియు మేట్ లకు నగదు ప్రోత్సాహం అందజేయడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగానే జిల్లాలో ఎక్కువ పని దినాలు కల్పించిన ఫీల్డ్ అసిస్టెంట్ లకు నగదు ప్రోత్సాహం అందించినట్లు ఆయన తెలిపారు. ఇందులో భాగంగానే జిల్లా స్థాయిలో అత్యధిక పని దినాల కల్పనలో 5వ స్థానంలో ఉన్న ఆయనకు 1000/- రూపాయలు నగదును డి ఆర్ డి ఓ అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ విష్ణువర్ధన్, ఏపిఓ మహిపాల్ రెడ్డి, ఈసీ యాదగిరి ఎల్లప్పను అభినందించారు. ఇదే స్ఫూర్తితో పనులు కొనసాగించాలని వారు ఫీల్డ్ అసిస్టెంట్లకు సూచించారు.

# దక్షిణ కాశీలో ఉన్నపలు సమస్యలపై ప్రభుత్వ సలహాదారులకు వినతిపత్రం



భిక్కనూరు ఏప్రిల్ 15 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)

మండల కేంద్రంలో గల ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం శ్రీసిద్ధరామేశ్వర స్వామి స్వయంభూలింగ మహాక్షేత్రంలో పలు సమస్యలపై మాజీమంత్రి ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ ఆలీకి పుణ;నిర్మాణ కమిటీ చైర్మన్ తాటిపాముల లింబాద్రి, వైస్ చైర్మన్ అందే దయాకర్ రెడ్డి,ఆలయ కమిటీ సభ్యులు, సదాశివ మహంత్ మర్యాదపూర్వకంగా కలిసి ఆలయ సమస్యలపై వినతిపత్రం అందజేశారు, ఆలయ సమస్యలు విన్న షబ్బీర్ అలీ వెంటనే స్పందించి ఎండోమెంట్ అధికారులతో మాట్లాడి సమస్యలను త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు, ఈకార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బల్యాల సుదర్శన్, ఉపసర్పంచ్ దుంపల మోహన్ రెడ్డి ఆలయ కమిటీ సభ్యులు చికోటి ప్రభాకర్, నీల ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# గూడూరు నియోజకవర్గ ఏర్పాటు కోసం యువజన జేఏసీ సమావేశం విజయవంతం చేయాలి

**-ముఖ్య సలహాదారు వాంకుడోత్ కటార్ సింగ్**

పెద్ద గూడూరు/కొత్తగూడ/గంగారంఏప్రిల్15. (తెలంగాణ పత్రిక ప్రతినిధి)



మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండలాన్ని ప్రత్యేక నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలనే డిమాండ్‌తో, ఈ నెల 18న గూడూరు అంగడి సెంటర్‌లో నిర్వహించనున్న యువజన జేఏసీ ఏర్పాటు సమావేశాన్ని, భారీ స్థాయిలో విజయవంతం చేయాలని యువజన జేఏసీ ముఖ్య సలహాదారు వాంకుడోత్ కటార్ సింగ్ కోరారు. బుధవారం రోజున గూడూరు మండల కేంద్రంలో ని, స్థానిక పీహెచ్‌సీ ఆవరణ లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నియోజక వర్గాల పునర్విభజనలో భాగంగా, గూడూరు మండలాన్ని నియోజక వర్గంగా ప్రకటించాలని ప్రజల డిమాండ్ పెరుగుతోందన్నారు. ఈ నేపథ్యంలో పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు ఒక్కటై పోరాటానికి సిద్ధమవుతున్నారని తెలిపారు. ఈ సమావేశానికి వివిధ కుల సంఘాలు, యువజన, విద్యార్థి, ఉపాధ్యాయ సంఘాలు, అలాగే ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు హాజరై విజయవంతం చేయాలనీ, గూడూరు మండలంలో ని అన్ని గ్రామాల నుండి యువకులు, విద్యావంతులు, ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి, ఈనెల 18న జరగనున్న సమావేశంలో పాల్గొని యువజన జేఏసీ కమిటీ ఏర్పాటు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో యువజన జేఏసీ ప్రతినిధులు కాయితోజు దేవేంద్ర చారి, పెసరి శివ, బానోత్ రామన్న నాయక్, భూక్యా సురేష్ నాయక్, ఎండి రహీం పాషా, నూకల అశోక్, మండల కుమార్, బానోత్ భాస్కర్ నాయక్, చీదురు హరీష్, గుగులోత్ రాజేందర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# జూన్ నాటికి తహసీల్దార్ కార్యాలయాలు సిద్ధం చేయాలి

**-మే 15లోగా అంగన్వాడీ మరమ్మత్తులు పూర్తి**

**-విద్యా సంవత్సరం ముందే స్కూల్ పనులు పూర్తి**

**-గడువు లోగా అన్ని పనులు పూర్తి చేయాలి.**

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి,ప్రతినిధి ఏప్రిల్ 15 ( తెలంగాణ పత్రిక )

జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులను గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలనిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ఇంజనీరింగ్ అధికారులతో అభివృద్ధి పనుల పురోగతి పై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,జిల్లాలోని విద్యా సంస్థల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, నూతన తరగతి గదుల నిర్మాణం, మౌలిక వసతుల ఏర్పాటును వేగవంతం చేసి వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే పూర్తి చేయాలని ఆదేశించారు.జిల్లాలో నిర్మాణంలో ఉన్న తహసీల్దార్ కార్యాలయాల పనులను జూన్ నాటికి పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, ప్రారంభోత్సవాలకు సిద్ధంగా ఉంచాలని పేర్కొన్నారు.పనుల వేగవంతం కోసం అవసరమైతే అదనపు షిఫ్ట్‌లు ఏర్పాటు చేయాలని, రాత్రివేళల్లో కూడా లైటింగ్ సదుపాయాలతో పనులు కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.



అలాగే, జిల్లాలో చేపట్టిన అంగన్వాడీ కేంద్రాల మరమ్మత్తు పనులను మే 15లోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో ఈఈ పీఆర్ శంకరయ్య,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు సేఫ్టీ నియమాలు పాటించాలి

**-చిన్న శంకరంపేట ఎస్సై నారాయణ గౌడ్**

**-విద్యార్థులకుప్రయాణికులకు అవగాహణ**

మెదక్ జిల్లా చిన్న శంకరంపేట ఏప్రిల్ 15.( తెలంగాణ పత్రిక)



వాహనాల నడిపే సమయంలో హెల్మెట్ ధరించండి,మద్యం సేవించి వాహనాలు నడపకండి, రోడ్డు ప్రమాదంలో ప్రమాదవశాత్తు మీకేమైనా జరిగితే మీ కుటుంబం రోడ్డున పడుతుంది,మా వయసులో ఉన్న మీ పిల్లలు అనాథలుగా మారుతారు అంటూ, రోడ్డు సేఫ్టీ నియమాలపై ప్రయాణికులకుబుధవారం మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద విద్యార్థులకు వాహనదాలకు ఎస్సై నారాయణగౌడ్అవగాహణ కల్పించారు. విద్యార్థులు. పాఠశాల విద్యార్థులచే వాహన దారులు రోడ్డు పైన ప్రయాణించేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి తెలిపారు. జాతీయ ప్రధాన రహదారిపై హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలను నడిపే వారిని, సీట్ బెల్ట్ లేకుండా కార్లు,పరిమితికి మించి ప్రయాణికులు ఎక్కించుకునే ఆటోలను ఆపి రోడ్డు భద్రత నియమాలు పాటించాలని విద్యార్థులు చేసే సూచనలు పలువురిని ఆకర్షించింది. వివిధ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చిన్న శంకరంపేట ఎస్సై నారాయణ గౌడ్ సిబ్బంది పాల్గొన్నారు

## అరవై అలైవ్ రోడ్డు భద్రతపై వాహనదాలకు విద్యార్థులు అవగాహన

మెదక్ జిల్లా చిన్న శంకరంపేట ఏప్రిల్ 15 (తెలంగాణ పత్రిక)




వాహనాలు నడిపే సమయంలో హెల్మెట్ ధరించండి మద్యం సేవించి వాహనాలు నడపకండి అని చిన్న శంకరంపేట మండలంలోని చందాపూర్ పాఠశాల విద్యార్థులు రోడ్డుపై వెళ్లే వాహనాలను ఆపి ప్లేయర్ కార్డులతో అవగాహన కల్పించడం ఎంతో హర్షనీయమని గ్రామ సర్పంచ్ చెన్న గౌని కృష్ణ గౌడ్, ప్రధానోపాధ్యాయుడు పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. బుధవారం చిన్నశంకరంపేట నుండి చందాపూర్ వస్తున్న వాహనదాలను ఆపి నియమ నిబంధనల గురించి వాహనదారులకు తెలియజేయడంతో వారిని అభినందించారు. ఎక్కడికిపోయినా హెల్మెట్ తప్పనిసరని మద్యం సేవించి వాహనాలు నడిపే సమయంలో ప్రమాదవశాస్తూ మీకు ఏమైనా జరిగితే మీ కుటుంబం రోడ్డున పడుతుంది ఇంట్లో ఉన్న మీ పిల్లలు అనాథాలుగా చేయకండని వాహనదారులకు తెలపడంతో పలువురు విద్యార్థులను అభినందించారు. పోలీసు అధికారులు గ్రామాలలో రోడ్డు భద్రత నియమాలపై ఓవైపు అవగాహన కల్పిస్తే చందాపూర్ లో విద్యార్థులు అవగాహన కల్పించడం పలువురుని ఆకర్షించింది ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కృష్ణ గౌడ్ ప్రధానోపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో నాణ్యత, వేగం పై దృష్టి







**-ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్మాణాలు.**

**-గడువులోపు పూర్తి చేయాలని ఆదేశాలు.**

**-జిల్లా కలెక్టర్ అంకిత్**

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఏప్రిల్ 15

సుజాతానగర్ మండలం మర్రి తండ గ్రామంలో అమలవుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ అంకిత్ బుధవారం సమగ్రంగా పరిశీలించారు. గ్రామంలో మొత్తం 99 ఇళ్లకు అనుమతులు మంజూరు కాగా, అందులో 65 ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని, మిగిలిన ఇళ్ల పనులు వివిధ దశల్లో కొనసాగుతున్నాయని సంబంధిత అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గ్రామంలో పలువురు లబ్ధిదారుల ఇళ్లను ప్రత్యక్షంగా సందర్శించి నిర్మాణ నాణ్యత, పనుల పురోగతిని సవివరంగా పరిశీలించారు. లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి ఇప్పటివరకు జరిగిన వ్యయం, ప్రభుత్వం నుండి విడుదలైన నిధులు వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. లేబర్ చార్జీలు ఎంత అవుతున్నాయి, అదనంగా లబ్ధిదారులు ఎంత మొత్తం వెచ్చిస్తున్నారు వంటి అంశాలపై ప్రశ్నించి సమగ్ర సమాచారం సేకరించారు. ఈ క్రమంలో మూడ్ మౌనిక, హాథిరాం, భూక్య అమల, భూక్య సునీత, భూక్య పంతులీ తదితర లబ్ధిదారుల ఇళ్లను పరిశీలించారు. గ్రామంలో సుమారు 650 మంది జనాభా ఉండగా, వారిలో అధిక సంఖ్యలో తాపీ మేస్త్రీలు ఉన్నారని కలెక్టర్ గమనించారు. ప్రభుత్వం అందిస్తున్న రూ.5 లక్షల ఆర్థిక సహాయానికి అదనంగా లబ్ధిదారులు స్వంతంగా పెట్టుబడి పెట్టి, తామే స్వయంగా ఇళ్ల నిర్మాణంలో పాల్గొనడం ద్వారా లేబర్ ఖర్చులను తగ్గించుకుంటూ ఇళ్లను నిర్మించుకుంటున్న విషయాన్ని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఇళ్ల నిర్మాణం ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలు, నిబంధనల ప్రకారం జరుగుతోందో లేదో అధికారులను ప్రశ్నించి వివరాలు తెలుసుకున్నారు. ఇళ్ల విస్తీర్ణం, నిర్మాణ పరిమాణాన్ని అధికారులతో టేప్‌తో కొలిపించి నిర్ధారించారు. ఎలాంటి నాణ్యత లోపాలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ కొనసాగించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, అన్ని నిర్ణయాలను సమర్థవంతంగా అమలు చేయాలని, పనుల పురోగతిపై కట్టుదిట్టమైన పర్యవేక్షణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ప్రభుత్వం నిర్దేశించిన నియమ నిబంధనలకు అనుగుణంగా, నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ఇళ్ల నిర్మాణాలను చేపట్టాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. మిగిలిన ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట తాసిల్దార్ కృష్ణ ప్రసాద్, ఎంపీడీవో భారతి, గృహ నిర్మాణ శాఖ ఏఈ లాల్ సాబ్, పంచాయతీ సెక్రటరీ విజయలక్ష్మి, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సమాన పని కి సమాన వేతనం ఇవ్వాలి

**-సిఐటియు జిల్లా కార్యదర్శి ఎండి సలీం.**

మిర్యాలగూడ ప్రతినిధి//ఏప్రిల్ 15:(తెలంగాణ పత్రిక):-

రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టిజన్ కార్మికులు చేస్తున్న సమ్మె ఉదృత రూపాన్ని దాల్చుతుంది. ఈ సందర్భంగా ఎనిమిదవ రోజు బుధవారం నాడు నల్గొండ జిల్లా సిఐటియు కార్యదర్శి ఎండి సలీం మిర్యాలగూడలోని సబ్ స్టేషన్ ముందు జరుగుతున్న ఆర్టిజన్ల సమ్మెకు మద్దతు తెలిపారు. ఆర్టిజన్ కార్మికులకు ఏపీఎస్ ఈబి పనిచేస్తున్న వారితోపాటు రూల్స్ అమలు చేయాలని, సంస్థలో శ్రమ దోపిడీ జరుగుతుందని ఆర్టిజన్ కార్మికులు రోజుకు 8 గంటల మాత్రమే పనిచేయవలసిందిగా 24 గంటలు పని చేయించుకుంటూ శ్రమ దోపిడీ చేస్తున్నారని విమర్శించారు. సంవత్సరానికి 300 రోజులు పని చేయాల్సిందిగా 450 పని చేయించుకుని వేతనాలు తక్కువ ఇస్తున్నారని అన్నారు. ఆర్టిజన్ కార్మికులతో పాటు వివిధ స్థాయిలో పనిచేస్తున్న వారు అత్యధికులు అన్ని విద్యార్హతలు కలిగి ఉన్నారని కొందరు ఐటిఐ చేస్తే ఎక్కువమంది ఇంటర్ డిగ్రీ పాలిటెక్నివ్వండి సాంకేతిక విద్యలను కూడా అభ్యసించిన వారు ఉన్నారని తెలిపారు. 2017 జూలై 29న నాటి ప్రభుత్వం కార్మికులతో చర్చలు జరిపి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చింది నేటికీ పరిష్కరించలేదని,సంస్థలో నియామకమైన నాటినుండి తక్కువ వేతనాలతో ఉద్యోగ విరమణ పొందుతూ 23 వేల నుండి 20వేల వరకు కార్మికులు తగ్గిపోయారని తెలిపారు. ఏపీఎస్ఈబీలో ఉద్యోగులందరికీ ఒకే రకమైన సర్వీసు రూల్స్ పాటించటం కుండ కారుణ్య నియామకాల్లో విద్యార్హతను బట్టి నియామకాలు ఉండాటం లేదన్నారు. సెలవు వర్తింపజేయడం క్రమశిక్షణ చర్యలు వంటి అంశాలు సీఎం కాకుండా జిల్లా ఎస్పీ పరిధిలో ఉండే విధంగా చూడాలి, సాధారణ బదిలీలు వర్తింపచేయటువంటి



అంశాలు పరిశీలించాలని అదేవిధంగా సబ్ స్టేషన్ లో సరిపడా స్టాఫ్ లేకపోవడం వల్ల కనీస అవసరాలు లేకపోవడం వంటి సమస్యలు తీవ్రంగా ఉన్నందున వీటిని సంబంధిత అధికారులకు కార్మికులు పలుమార్లు ఫిర్యాదు చేసిన పరిష్కారం కాకపోవడంతో కార్మికులు ఆందోళనతో ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు మల్లేష్, గౌతమ్ రెడ్డి, సైదులు, రాజు, రైతు సంఘం నాయకులు వెంకటేశ్వర్లు, మంగారెడ్డి, అదేవిధంగా ఆర్టిజన్ నాయకులు కూడా పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలి







**-అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ.**
**-రోడ్డు భద్రతా నియమాలను పాటించడం ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యత**
**-ఎస్పీ రోహిత్ రాజు**
**-పోలీసుల ఆధ్వర్యంలో అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా అవగాహనా కార్యక్రమం**

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఏప్రిల్ 15

అశ్వారావుపేటలో రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు "అరైవ్ ఎలైవ్" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని శ్రీ శ్రీ ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, మున్సిపల్ పాలకమండలి సభ్యులు, అధికారులు, విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం అత్యవసరమని అన్నారు.మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రాణాంతకమని హెచ్చరించారు.మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని,హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడపకూడదని స్పష్టం చేశారు.కారులో ప్రయాణించే వారు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు. అనంతరం ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ, "అరైవ్ ఎలైవ్" కార్యక్రమ ముఖ్య ఉద్దేశం ప్రజల్లో రోడ్డు భద్రతపై చైతన్యం కల్పించడం అని తెలిపారు. ముఖ్యంగా యువతలో ట్రాఫిక్ నియమాల పట్ల అవగాహన పెంపొందించడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని అన్నారు.చిన్న చిన్న నిర్లక్ష్యాలు కూడా పెద్ద ప్రమాదాలకు దారితీస్తాయని హెచ్చరిస్తూ,ప్రతి ఒక్కరూ బాధ్యతగా డ్రైవింగ్ చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో భాగంగా కళాకారులచే రోడ్డు భద్రతపై అవగాహన కల్పించే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థుల్లో చైతన్యం పెంపొందించేందుకు పాఠశాల స్థాయిలో వక్తృత్వ పోటీలు నిర్వహించగా అందులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, ఎస్పీ రోహిత్ రాజు, మున్సిపల్ చైర్మన్ శశికళ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. అనంతరం రోడ్లపై హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్లు పంపిణీ చేసి,వాటి ప్రాముఖ్యతను వివరించారు.ఈ సందర్భంగా అధికారులు, ప్రజలు కలిసి రోడ్డు భద్రత నియమాలను పాటిస్తూ సురక్షిత ప్రయాణం చేయాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జూపల్లి శశికళ, వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు,మున్సిపల్ కమిషనర్ నాగరాజు, అశ్వారావుపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగరాజు రెడ్డి, ఎస్సై యాయాతి రాజు,అదనపు ఎస్ఐ అఖిల, ఎంపీడీవో అప్పారావు, మున్సిపాలిటీ పాలకవర్గ సభ్యులు, సర్పంచులు, ఉప సర్పంచులు, అంగన్వాడి కార్యకర్తలు, వివోఏ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అక్షర పాలిసెట్ కోచింగ్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

**-పాలిటెక్నిక్ కోర్సులతో ఎన్నో ఉద్యోగ అవకాశాలు**

కామారెడ్డి ,ఏప్రిల్ 15, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని విజన్ జూనియర్ కళాశాలలో పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులకు అక్షర పాలిటెక్నిక్ కోచింగ్ సెంటర్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సును,పాలీసెట్ నమూనా పరీక్ష ను నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రముఖ గణిత శాస్త్ర అధ్యాపకులు జాలిగామ శ్రీకాంత్ మాట్లాడుతూ పాలిటెక్నిక్ కోర్సులతో ఎక్కువగా ఉద్యోగ అవకాశాలు ప్రభుత్వ ప్రైవేటు రంగంలో ఉన్నాయని,ఈ విద్యా సంవత్సరంలో కొత్త కోర్సులను కూడా ప్రారంభించడం జరుగుతుందని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పోటీ పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని విద్యార్థులు దానికి అనుగుణమైన ప్రణాళికలను రూపొందించుకొని ర్యాంకులను సాధించాలని విద్యార్థులకు సూచించారు. అక్షర పాలిటెక్నిక్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ బాలు మాట్లాడుతూ ప్రస్తుతం పాలిటెక్నిక్ ఎంట్రెన్స్ లో ర్యాంకులు సాధించడానికి కావాల్సిన శిక్షణను అందజేయడం జరుగుతుందని, అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం విద్యార్థులకు వారి యొక్క సూచనలను సలహాలను అందజేస్తారని ఈ



అవకాశాన్ని కామారెడ్డి జిల్లా విద్యార్థులు అందరూ ఉపయోగించుకోవాలని అన్నారు మరిన్ని వివరాలకు 9492874006 నెంబర్ కి సంప్రదించాలని అన్నారు.

# దోస్త్ నోటిఫికేషన్ విడుదల

**-ప్రభుత్వ డిగ్రీ కళాశాల గంభీరావుపేట లో**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ 15

2026-27 విద్యా సంవత్సరంలో సీట్ల భర్తీకి డిగ్రీ ఆన్లైన్ సర్వీసెస్ తెలంగాణ (దోస్త్) నోటిఫికేషన్ విడుదలైంది. ఏప్రిల్ 15వ తేదీ నుంచి మే 7వ తేదీ వరకు తొలి విడతలో సీట్ల భర్తీ ప్ర క్రియ కొనసాగుతుందని డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వి.విజయలక్ష్మి, దోస్త్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం ప్రభాకర్ బుధవారం తెలిపారు. విద్యార్థులు రూ.200 రిజిస్ట్రే షన్ ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవాల న్నారు. మూడు దశల్లో సీట్ల కేటాయింపు ఉం టుందని, సీట్లు పొందిన విద్యార్థులు ఆయా కాలేజీల్లో జూన్ 20 నుంచి 27వ తేదీ మధ్యలో అడ్మిషన్ తీసుకోవాలన్నారు. ముఖ్యమైన తేదీలు ఇలా..మొదటి విడతలో ఏప్రిల్ 30వ తేదీ నుంచి మే 8వ తేదీ వరకు వెబ్ ఆప్షన్ పెట్టు కోవాలి. మే 14వ తేదీన తొలి దశ సీట్ల కేటాయింపు ఉంటుంది. రెండో దశలో మే 15వ తేదీ నుంచి మే 26వ తేదీ వరకు వెబ్ ఆప్షన్లు పెట్టుకోవాలి. మే 30వ తేదీ సీట్ల కేటాయింపు ఉంటుంది. మూడో విడతలో మే 31వ తేదీ నుంచి జూన్ 16వ తేదీ వరకు వెబ్ ఆప్షన్లు పెట్టుకోవాలి. జూన్ 20వ తేదీన సీట్ల కేటాయింపు ఉంటుంది.మన కళాశాలలో BA- 120 సీట్లు, ఫిజికల్ సైన్స్ -60 సీట్లు, లైఫ్ సైన్స్-60 సీట్లు బీకాం సీఏ -120 సీట్లు, బి.ఎఫ్.ఎస్. ఐ.-60 సీట్లు ఉన్నాయని తెలిపారు. కళాశాలలో అడ్మిషన్ నమోదు కొరకు,1. ఆధార్ తో లింకు ఉన్న ఫోన్ నెంబర్.2. ఎస్ ఎస్ సి మెమో జిరాక్స్3. ఇంటర్మీడియట్ మెమో జిరాక్స్. 4. ఆధార ధ్రువీకరణ పత్రం ఒరిజినల్ 5. కుల ధ్రువీకరణ పత్రం 6. ఆధార్ కార్డు 7. పాస్పోర్ట్ సైజ్ ఫోటో (2) తదితర సర్టిఫికెట్లతో నమోదు చేసుకోగలరని తెలిపారు. అదేవిధంగా, ఎన్ఎస్ఎస్ డబ్ల్యూఈసి టాస్క్ సర్టిఫికెట్ కోర్స్ , లైబ్రరీ, ల్యాబ్స్ లాంటి వివిధ ఉన్నత విద్య సౌకర్యాలు ప్రతి సంవత్సరం జాబ్ మేళా నిర్వహించి చదువుతోపాటు ఉద్యోగ అవకాశాలు కూడా కల్పిస్తున్నటువంటి విద్యా సంస్థ అని, నెట్, సెట్, పీహెచ్డీ లాంటి ఉన్నత అర్హత తో కూడిన అపార అనుభవం గల అధ్యాపకులచే విద్యా బోధన చేస్తున్న ఏకైక విద్యా సంస్థ అని ఇంటర్మీడియట్ పాస్ అయిన ప్రతి విద్యార్థి దోస్త్ ఆన్లైన్ అడ్మిషన్ రిజిస్ట్రేషన్ లో గంభీరావుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలను మొదటి ప్రాధాన్యతగా ఎంచుకొని కళాశాలలో చేరగలరని ప్రిన్సిపాల్ కోరారు.

## ఇంటర్ స్టేట్ ఫస్ట్ ర్యాంకర్ కు కలెక్టర్ ఘన సన్మానం



ఊర్కొండ ఏప్రిల్ 15 (తెలంగాణ పత్రిక)

నాగర్ కర్నూల్ జిల్లా ఊర్కొండ మండలం ఊర్కొండపేటకు చెందిన ఇంటర్ విద్యార్థిని షగుఫ్తనాజ్. తాను కల్వకుర్తి పట్టణంలోని న్యూ ఎరా గర్ల్స్ జూనియర్ కళాశాలో చదివి ఇంటర్ పరీక్షా ఫలితాల్లో బైపిసి ఫస్టియర్ విభాగంలో 440 కి 438 మార్కులతో రాష్ట్ర స్థాయిలో 1వ ర్యాంక్ సాధించి తన ప్రతిభను చాటింది.నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాణావత్ సంతోష్ స్టేట్ ఫస్టు ర్యాంకర్ షగుఫ్తనాజ్ మరియు హాజీరా ఉన్నీసా ,సహాస్ర లను కలెక్టర్ శాలువాకప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా గర్వపడేలా చక్కటి ర్యాంకులు అందించిన కళాశాల ప్రిన్సిపాల్ మన్న సత్యంని అభినందించారు. క్రమశిక్షణ , పట్టుదల, అంకితభావంతో గురువులు చెప్పిన ప్రకారం చదువుకొని చక్కటి ప్రతిభను చాటిన విద్యార్థుల్ని కలెక్టర్ అభినందించారు.ఈ కార్యక్రమంలో సామాజిక విద్యావేత్త సదానందం గౌడు, మహమ్మద్ షమీ తదితరులు పాల్గొన్నారు.

## గర్గుల్ విద్యార్థిని కలిగోట వీణ ను అభినందించిన కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి ,ఏప్రిల్ 15,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)




కామారెడ్డి జిల్లా గర్గుల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని కలిగోట వీణ జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరుస్తూ గర్వకారణంగా నిలిచింది. ఇటీవల రాంచీ, రాజగిర్‌లో నిర్వహించిన సబ్ జూనియర్ నేషనల్ హాకీ చాంపియన్‌షిప్‌లలో ఆమె అద్భుత ప్రదర్శనతో భారత జట్టుకు ఎంపికైంది.ఈ ఇండియన్ టీం క్యాంప్ ఏప్రిల్ 19 నుండి భోపాల్‌లోని ఎస్ ఏ ఐ సెంటర్‌లో నిర్వహించబడనుంది. ఇక్కడి నుంచే జపాన్‌లో జరగనున్న సబ్ జూనియర్ ఆసియా కప్‌కు భారత జట్టు కు ప్రాతినిధ్యం వహించనుంది. అండర్ 18 ఇండియన్ టీం కి సెలెక్ట్ అయిన కలిగొట వీణ ను కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ బుధవారం తన చాంబర్ లో అభినందించి, శాలువతో సన్మానించారు.ఈ కార్యక్రమం లో జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్ రాజు, ఫిజికల్ డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.

## నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం చేయూత

**-నూతన వస్త్రాలు అందజేసిన మాజీ జడ్పీటీసీ తీగల తిరుమల్ గౌడ్**

కామారెడ్డి, ఏప్రిల్ 15, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



ఇల్లు లేని నిరుపేద ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుంది దాంట్లో భాగంగానే ఇల్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిందని మాజీ జెడ్పిటిసి సభ్యుడు తీగల తిరుమల్ గౌడ్ అన్నారు. బుధవారం రోజుకామారెడ్డి జిల్లా దోమకొండ మండలంలోని ముత్యంపేట గ్రామంలో ఇందిరమ్మ లబ్ధిదారులైన నక్క సరిత - లక్ష్మీ నరసింహులు నిర్మించుకున్న ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో ఆశ బోయిన అక్షర శ్రీనివాస్ లతో కలిసి ఆయన పాల్గొన్నారు . లబ్ధిదారు కుటుంబానికి నూతన వస్త్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ సహకారంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇండ్లు నిర్మించి ఇవ్వడానికి ప్రతి ఒక్కరికి ఐదు లక్షల రూపాయలను అందిస్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అనంత రెడ్డి, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి ఆశ బోయిన శ్రీనివాస్.దోమకొండ కాంగ్రెస్ అధ్యక్షుడు సీతారాం మధు. రాజు, భాస్కర్ రెడ్డి, ముత్యం గౌడ్ మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నాయకులు కత్తుల సుధాకర్ పై వేటు

దేవరుప్పుల, ఏప్రిల్ 15 (తెలంగాణ పత్రిక):



కడవెండి గ్రామ బీఆర్ఎస్ నాయకులు, తెలంగాణ ఉద్యమకారుడు, సోషల్ మీడియా మాజీ కోఆర్డినేటర్, మండల కమిటీ సభ్యులు కత్తుల సుధాకర్ పై ఆ పార్టీ గ్రామ శాఖ వేటు వేసింది. సుధాకర్ ను బీఆర్ఎస్ పార్టీ నుంచి బుధవారం గ్రామ శాఖ అధ్యక్షులు తాటి పెల్లి మహేష్ సస్పెండ్ చేస్తూ లేఖను విడుదల చేశారు. గ్రామపంచాయతీ ఎన్నికల సమయంలో పార్టీకి వ్యతిరేకంగా పనిచేసినందున, ఇటీవల కాలంలో పార్టీ వ్యతిరేకకార్యకలాపాలకు పాల్పడుతున్నందున. ఈ నిర్ణయం తీసుకున్నట్టు గ్రామ శాఖ అధ్యక్షులు తాటి పెల్లి మహేష్ లేఖలో పేర్కొన్నారు. పార్టీతో కలిసి పని చేయాలని చాలాసార్లు కోరినప్పటికీ సుధాకర్ తీరు మార్చుకోలేదని అందువల్ల సస్పెండ్ నిర్ణయం తప్ప లేదన్నారు. సుధాకర్ పార్టీ పట్ల ప్రవర్తించిన తీరును గ్రామ శాఖ పలుసార్లు మండల శాఖ దృష్టికి కూడా తీసుకెళ్లినట్టు ఆయన వెల్లడించారు. అంతేకాకుండా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు దృష్టికి తీసుకెళ్లినట్టు కూడా ఆయన తెలిపారు. అధిష్టానం నిర్ణయం మేరకే గ్రామ శాఖ సుధాకర్ పట్ల సస్పెండ్ నిర్ణయం తీసుకుందన్నారు.

## శ్రావణి మృతి పై పూర్తి విచారణ జరపాలి

-కుటుంబాన్ని ఆదుకోవాలి
-మాజీ ఎమ్మెల్యే జాజుల సురేందర్ డిమాండ్




కామారెడ్డి, ఏప్రిల్ 15, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి పట్టణంలోని హాస్టల్ విద్యార్థిని మృతి బుధవారం తీవ్ర ఉద్రిక్తత కుదారి తీసిందిబాధిత కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం ఇప్పించాలి విద్యార్థినిపై దాడి జరిగిందనే అనుమానాలు ఉన్నాయని బాధిత కుటుంబానికి నష్టపరిహారం అందించాలని మాజీ ఎమ్మెల్యే జాజాల డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగం ఇప్పించాలని డిమాండ్ చేశారు. రాస్తారోకోతో ప్రధాన రహదారిపై భారీగా వాహనాలు నిలిచిపోయాయి. రాస్తారోకో విరమించాలని ఎస్పై మహేష్, సీఐ రాజిరెడ్డి లో సర్దిచెప్పినా ఆందోళన విరమించలేదు. బాలికల వసతిగృహంలో కనీస వసతులు లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వాచ్మన్ లేకపోవడం, సీసీ కెమెరాలు పని చేయకపోవడం రాత్రిపూట అధికారులు ఎవరూ లేకపోవడం వల్లే ఈ ప్రమాదం సంభవించిందన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే విద్యార్థిని మృతి చెందిందని ఆరోపించారు. రాస్తారోకోతో ట్రాఫిక్కు ఇబ్బందులు ఏర్పడడంతో బాన్సువాడ డీఎస్పీ విఠల్ సంఘటనా స్థలానికి చేరుకున్నారు.

## కోలమద్ది గ్రామం హర్ ఘర్ జల్ పథకానికి ఎంపిక

-అవార్డు అందుకున్న సర్పంచ్ దిలీప్ కుమార్

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ 15



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం కొలమద్ది గ్రామంలో జల్ మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు ఇందులో భాగంగా హర్ ఘర్ జల్ ప్రభుత్వ పథకంలో కొల్లమద్ది గ్రామం ఎంపిక కావడంతో రూరల్ వాటర్ సప్లై ఆర్డబ్ల్యూఎస్ డి ఈ పావని చేతుల మీదుగా సర్పంచ్ దిలీప్ కుమార్ కు సర్టిఫికెట్ (అవార్డు) ప్రధానం చేశారు సర్పంచ్ దిలీప్ మాట్లాడుతూ నూరు శాతం సురక్షితమైన నల్ల నీరు అందించడం వలన ఇది సాధ్యమైందని తెలిపారు, ఈ పథకంలో కోళ్లమద్ది గ్రామాన్ని ఎంపిక చేసినందుకు అధికారులకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఈ ప్రేమ్ కుమార్, పంచాయతీ సెక్రటరీ సురేష్, పాలకవర్గం సభ్యులు మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులు ప్రారంభించిన సర్పంచ్ సంజీవ్,మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్




కామారెడ్డి, ఏప్రిల్ 15,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా దోమకొండమండలంలోని గొట్టుముక్కల గ్రామంలో బుధవారం సిసి రోడ్డు పనులను గ్రామ సర్పంచ్ నత్తి సంజీవ్ మాజీ జెడ్పిటిసి సభ్యుడు తీగల తిరుమల గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఎన్ఆర్ ఈజీఎస్ నిధులు 20 లక్షల రూపాయలు మంజూరైనట్లు తెలిపారు. అట్టి నిధుల ద్వారా గ్రామంలో సిసి రోడ్డు పనులను ప్రారంభించడం జరిగిందన్నారు ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ సహకారం తో నిధులు మంజూరైనట్లు తెలిపారు.కార్యక్రమంలో ఎంపీఓ రవికుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అనంతరెడ్డి దోమకొండ పట్టణ అధ్యక్షుడు సీతారాం మధు, గొట్టిముక్కల గ్రామ అధ్యక్షుడు సంతోష్ రెడ్డి, పాలకవర్గ సభ్యులుగ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ప్రమాద రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలి

-వెహికల్ ఇన్స్పెక్టర్ ఉదయ్



కామారెడ్డి, ఏప్రిల్ 15, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లామహమ్మద్ నగర్లో నిర్వహించిన మరో కార్యక్రమంలో ఏ ఎం బి ఐ లు ఉదయ్, మధుకర్ బుధవారంపాల్గొని గ్రామ పాలకవర్గం ఆటో డ్రైవర్లను ఉద్దేశించి మాట్లాడారు. ప్రతి గ్రామం ప్రమాద రహిత గ్రామంగా మారాలని, డ్రైవర్లు నిబంధనలు పాటిస్తూ ఇతరులకు ఆదర్శంగా నిలవాలని వారు సూచించారు. ఈ అవగాహన కార్యక్రమాల్లో స్థానిక ప్రజా ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## 21న మండల కేంద్రాలు మున్సిపాల్టీలో నిర్వహించనున్న ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99

-మండల సభలకు పకడ్బందీ ఏర్పాట్లు.
-వేసవిలో త్రాగునీటి ఎద్దడి రాకుండా పటిష్ట చర్యలు చేపట్టాలి.
-జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 15 ఏప్రిల్

ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 21న మండల కేంద్రాలు, 04 మున్సిపాల్టీలో నిర్వహించనున్న సభలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్.అధికారులను ఆదేశించారు. బుదవారం జిల్లా కలెక్టర్ గూగుల్ మీట్ ద్వారా అధికారులకు పలు సూచనలు చేశారు. ముందస్తుగానే సభా వేదికలను సందర్శించి క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను పరిశీలించాలని మండల ప్రత్యేక అధికారులను ఆదేశించారు. ఎంపీడీఓలు, తహసీల్దార్లతో, ఇతర మండల స్థాయి అన్ని శాఖల అధికారులతో సమావేశమై తగు సూచనలు చేయాలన్నారు. సభలు నిర్వహించే ప్రదేశాలలో తగిన నీడ, తాగునీరు వంటి కనీస వసతులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్లు మంజూరు, నూతన రేషన్ కార్డుల పంపిణీ, సన్న బియ్యం పంపిణీ, గృహలక్ష్మి, మహాలక్ష్మి, ఇందిరా మహిళా శక్తి పథకం,కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, సన్న వడ్ల బోనస్,ఇతర సంక్షేమ పథకాల గురించి సభలలో అవగాహన కల్పించడంతో పాటు, ఆయా పథకాల ద్వారా ప్రయోజనం పొందుతున్న లబ్ధిదారుల వివరాలు చదివి వినిపించాలని, లబ్ధిదారులతో వారి అనుభవాలను ప్రజలకు తెలియజేసేలా చూడాలన్నారు. రేషన్ కార్డులు, పెన్షన్లు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వంటి వాటికి సంబంధించి గ్రామ సభలలో వచ్చిన అర్జీలను మండల సభలకు ముందు తప్పనిసరిగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సభలకు ప్రజాప్రతినిధులను తప్పనిసరిగా ఆహ్వానించాలని, అందరూ భాగస్వాములు అయ్యేలా చొరవ చూపాలన్నారు. సభ ప్రారంభ సమయంలో ప్రోటోకాల్ ప్రకారం ముందుగా రాష్ట్ర గేయం, వినిపించాలన్నారు. రోడ్డు ప్రమాదాలపై అవగాహన పెంపొందించేందుకు ఉద్దేశించిన అరైవ్-అలైవ్ కార్యక్రమం గురించి




సభల్లో తెలియజేయాలని అన్నారు ప్రతిజ్ఞ కార్యక్రమం చేపట్టాలన్నారు.. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా సభల విజయవంతానికి అంకిత భావంతో కృషి చేయాలన్నారు. అనంతరం వేసవికాలంలో త్రాగునీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకునే విధంగా అధికారులకు పలు సూచనలు చేస్తూ క్షేత్రస్థాయిలో ఆర్డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ అధికారుల సమన్వయంతో తాగునీటి సమస్యకు నిర్మూలనకు కృషి చేయాలని, నీటి ఎద్దడి ముందుగా గుర్తించిన పక్షంలో ప్రత్యామ్నాయ చర్యల ద్వారా సమస్యను పరిష్కరించాలన్నారు. రోజు రోజుకు పెరుగుతున్న ఎండలు పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలనివేసవిలో ప్రజలు ఎండలు బారిన పడకుండా తగు జాగ్రత్తలు పాటిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఉష్ణోగ్రతలు అధికంగా నమోదు అవుతున్నాయని, ఎండ దెబ్బ తగలకుండా ప్రజలు ఆరోగ్య రక్షణ చర్యలు పాటించాలని స్పష్టం చేశారు. ఎండ తీవ్రత అధికంగా ఉన్న సమయాల్లో ప్రజలు ఇంటి నుండి బయటకు వెళ్లకుండా ఉండాలని, ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని తెలిపారు. ఉదయం 11 నుండి సాయంత్రం 4 గంటల మధ్య ఎండ అధికంగా ఉంటుందని ప్రజలు బయటికి వెళ్లొద్దని తెలిపారు. ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో వడ దెబ్బబారిన పడే అవకశాలున్నాయని, తద్వారా అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందన్నారు. వడదెబ్బకు గురైతే ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని వైద్యాధికారులను ఆదేశించారు. ఎండల్లో చిన్నారులు, వయోవృద్ధులతో ప్రయాణం చేయొద్దని ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని సూచించారు. ఇంటి నుండి బయటికి వస్తే తలకు ఎండ




తగలకుండా గొడుగు, కండువా, టోపితో కవరు చేసుకోవాలన్నారు. తరచుగా మంచినీళ్లు త్రాగాలని సూచించారు. మజ్జిగ, నిమ్మరసం, ఉప్పు పంచదార కలిపిన ద్రావణం, ఓఆరెస్ తీసుకోవాలని తెలిపారు. వదులుగా ఉన్న కాటన్ దుస్తువులు ధరించాలని తెలిపారు. ఎండలు వల్ల చర్మంపై ఎర్రటి దద్దుర్లు, పొడిబారడం లాంటి మార్పులను గమనించాలని తెలిపారు. వేడి వల్ల శరీర ఉష్ణోగ్రత పెరుగుతుందని, అలసట, నోరు ఎండి పోవడం, తలనొప్పి, ఒళ్లు నొప్పులు, వాంతులు, జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తే ఆలస్యం చేయక తక్షణమే సమీప ప్రభుత్వ ఆసుపత్రులల్లో వైద్య సేవలు పొందాలని తెలిపారు. అత్యవసర వైద్య సేవలకు 108 కు ఫోన్ చేయాలని అన్నారు. నిల్వ ఉన్న ఆహారం, వేపుళ్లు, ఆరు బయట ఆహార పదార్థాలుకు దూరంగా ఉండటం మంచిదని సూచించారు. ఉపాధి హామీ పథకం పనులు కూలీలు ఉదయం 6 నుండి 11, సాయంత్రం 4 నుండి 6 గంటలు వరకు పనులు చేపించాలని, పనులు జరుతున్న ప్రదేశాల్లో రక్షణ, జాగ్రత్తలు పాటించేలా షేడ్ నెట్స్, ఓఅర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్మికులు పనిచేస్తున్న ప్రాంతాల్లో ఎండదెబ్బ తగలకుండా రక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ గూగుల్ మీట్లో అదనపు కలెక్టర్ నగేష్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య,జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి, డాక్టర్ శ్రీరామ్, డిసిహెచ్ఎస్ శివదయాల్, ఇరిగేషన్ ఈ.ఈ శ్రీనివాస్, డీఎఫ్ఓ జో.జి , జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్, డిపిఓ యాదయ్య, ఆర్ అండ్ బి ఈ.ఈ వేణు,ఆర్.డబ్ల్యూ.ఎస్ మిషన్ భగీరథ. సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ 2026లో చోటు దక్కించుకున్న చిన్నారికి వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన

-మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీ రామానంద్ & మున్సిపల్ కమిషనర్ కాటం భాస్కర్ ..

నర్సంపేట ఏప్రిల్ 15 తెలంగాణపత్రిక

నర్సంపేట పట్టణం శాంతినగర్ లో నివాసం ఉంటున్న చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లికి చెందినమాజీ సైనికులు చింతకింది శివకృష్ణ - మౌనిక దంపతులకు ముగ్గురు సంతానం కాగా..మొదటి సంతానం కూతురు అక్షర 2020 జూన్ 3న జన్మించింది..రెండవ సంతానం అర్జున్ 2022 జూన్ 3వ తేదీన జన్మించడం జరిగింది..అదేవిధంగా మూడవ సంతానం కుమారుడు ఆదిత్య కూడా 2024 జూన్ 3న జన్మించగా..మీరు ముగ్గురు ఒకే నెల ఒకే తేదీన రెండేళ్ల వివదిలో జన్మించడంతో ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ 2026లో చోటు సంపాదించుకున్నారు..ఈ



సందర్భంగా మున్సిపల్ కార్యాలయం నందు ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు సంపాదించుకున్న చింతకింది అక్షర & వారి తల్లిదండ్రులను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీ లక్ష్మీ రామానంద్ & మున్సిపల్ కమిషనర్ కాటం భాస్కర్ ..ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్స్ బీరం




భరత్ రెడ్డి,పొన్నాల మనిషా ప్రకాష్,శ్రీరామోజు రోజా రాణి,ఇస్లావత్ రమా గోపి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొల్లూరి మధుకర్, 4వ వార్డు అధ్యక్షులు మంచినీళ్ల నాగరాజు, కాంగ్రెస్ పార్టీ యూత్ సభ్యులు కొర్ర రాహుల్,ఉపూల శాలూమ్, దేవోజు హేమంత్,భూక్యా గణేష్, చీకటి శివమణి తదితరులు పాల్గొన్నారు..

## పంటను పరిశీలించిన నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్

-పంట నష్టం జరిగిన రైతులు అధైర్య పడకండి మీకు అండగా ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఉన్నారు

నల్లబెల్లి ఏప్రిల్ 15 తెలంగాణపత్రిక



విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల మక్కజొన్న పంట దగ్ధం కావడం వల్ల నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి నర్సంపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పాలయి శ్రీనివాస్ కి ఆదేశాలు ఇవ్వడంతో వ్యవసాయ అధికారులతో కలిసి మూడు చెక్కల పల్లి గ్రామానికి వెళ్లి పంట నష్టపోయిన రైతులను కలిసి మీరు ధైర్యంగా ఉండండి నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి జరిగిన నష్టం పై క్షేత్రస్థాయిలో పరిశీలించి నష్టపరిహారం కొరకు నివేదిక తయారు చేసి ఇవ్వాలని అధికారులను ఆదేశించడం జరిగినది మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులు మీరు అధైర్య పడకండి ధైర్యంగా ఉండండి రైతులకు జరిగిన నష్టపరిహారం ఎమ్మెల్యే సహకారంతో ప్రభుత్వం నుండి అందే విధంగా కృషి చేస్తామని రైతులకు హామీ ఇచ్చినారు ఈ కార్యక్రమంలో నర్సంపేట ఏడిఏ దామోదర్ రెడ్డి ఎమ్మార్వో కృష్ణ నల్లబెల్లి వ్యవసాయ అధికారి రజిత వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి చిట్యాల తిరుపతి రెడ్డి నర్సంపేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి కిరణ్ నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్ జిల్లా కాంగ్రెస్ సభ్యులు జిల్లా మునీందర్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి జెట్టి రామ్మూర్తి ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు బౌసింగ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చిట్యాల ఉపేందర్ రెడ్డి నల్లగొండ సుధాకర్ వేముల సంపత్ రెడ్డి వెంగళ దాస్ రమేష్ జంగిలి మోహన్ పోగుల కుమారస్వామి వైనాల పవన్ రఫీద్ నాయక్ సర్పంచ్ భూక్య భాస్కర్ రమణ మూడు చెక్కలపల్లి గ్రామ అధ్యక్షులు రమేష్ నాయక్ వెంకన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు పాల్గొన్నారు.

## వారసత్వ కట్టడాలను పరిరక్షించాలి

-మొదటిపేజీ తరువాయి

వక్ఫ్ ట్రిబ్యునల్ లో కేసు పెండింగ్ గురించి చర్చించారు. కేసు పూర్వాపరాలను గురించి వివరించారు. ట్రిబ్యునల్ పరిధిలో పెండింగ్ లో ఉన్న పనులను మినహాయించి, మిగిలిన పనులను వారంలోగా ప్రారంభించి, వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కుతుబ్ షాహి టూంబ్స్ నుంచి గోల్కొండ కోట వరకు 1.3 కిలోమీటర్ల రోప్ వే నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలు ఏ స్థాయిలో ఉన్నాయని ఆరా తీశారు. క్లియరెన్స్ స్టేజిలో ఉన్నాయని, ఆయా శాఖల నుంచి అనుమతులు వచ్చిన వెంటనే డీపీఆర్ సిద్ధం చేస్తామని అధికారులు చెప్పారు. అనంతరం కటోరా హౌస్ ను సందర్శించారు. కులీకుతుబ్ షా అర్బన్ డెవలప్మెంట్ ఆటోఆరిటీని సమన్వయం చేసుకుని , డీపీఆర్ ను సిద్ధం చేయాలని పర్యాటక శాఖ అధికారులను ఆదేశించారు. కటోరా హౌస్ ను పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలని సూచించారు. కటోరా హోస్ పరిసర ప్రాంతాల్లో ఉన్న వ్యర్థాలను వెనువెంటనే తొలగించాలని అధికారులు ఆదేశించారు. తర్వాత గోల్కొండ కోట సమీపంలోని బస్ స్టాప్ వద్ద ఉన్న ఖాళీ ప్రదేశంలో లాడ్ బజార్ తరహాలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాన్నారు. ఈ ప్రతిపాదనలను నేషనల్ మోనుమెంట్ మిషన్ అథారిటీకి పంపి అనుమతులు పొందాలని సూచించారు. అక్కడి నుంచి ఖజానా బిల్డింగ్ మ్యూజియంకు చేరుకున్నారు. ఎంతో చారిత్రాత్మక విలువైన కళాఖండాలు ఉన్న ఈ మ్యూజియం ను పర్యాటకంగా అభివృద్ధి చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ ప్రదేశంలో చేనేత వస్త్రాల ప్రదర్శన ను ఏర్పాటు చేయాలని పురావస్తు , అధికారులను ఆదేశించారు. కేబీ మ్యూజియం వెనక భాగంలో ఉన్న ఆక్రమణలను పోలీస్ శాఖ సహకారంతో వారం రోజుల్లో తొలగించాలని అన్నారు. అద్భుతమైన చారిత్రక కట్టడాలు, వారసత్వ సంపద, ప్రకృతి రమణీయ ప్రదేశాలు ఉన్నాయని, వాటిని ప్రపంచ పర్యాటకులకు పరిచయం చేసేలా ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం చేతకానితనం వల్ల ఇబ్బందులు పడుతున్న రైతులు

-ప్రభుత్వ నిర్లక్ష్యం,అధికారుల అలసత్వముతో ఇబ్బందులకు గురవుతున్న రైతులు.
-బిజెపి పార్టీ మండల అధ్యక్షులు తడుక వినయ్ గౌడ్

నల్లబెల్లి ఏప్రిల్ 15 తెలంగాణపత్రిక



ప్రభుత్వ నిర్లక్ష్యము,అధికారుల అలసత్వముతో మక్కల రైతుల ఉసురు పోసుకుంటున్నారని,కొనుగోలు కేంద్రాలు తెరవడా నికి నానా ఇబ్బందులు పెట్టిన ప్రభుత్వం కేంద్రాలు తెరిచిన తర్వాత పంటను కొనుగోలు చేయడంలో కూడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు తడుక వినయ్ గౌడ్ అన్నారు.మండల పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో వినయ్ గౌడ్ మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం చేతకానితనం వల్ల కొనుగోలు కేంద్రాలలో రైతులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు.ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లనే రైతులు ఇబ్బందులు పడుతున్నారని, ముందస్తు ప్రణాళిక లేకపోవడమే ఇందుకు కారణమని వెంటనే నంచులు తెప్పించి కొనుగోలు చెయ్యాలన్నారు.కొనుగోలు కేంద్రాలలో రైతుల వద్ద నుండి చేయాల్సిన మక్కలు కొనుగోలు ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వక అలసత్వం చేస్తుందని, కొనుగోలు కేంద్రాలకు మక్కలు తీసుకొచ్చి రోజులు పైన గడుస్తున్నా ఇంతవరకు కాంటాలు కావడంలేదని, రైతులను ఇబ్బంది పెట్టి ఆఖరికి మక్కలను దళారులకు అగ్గువ రేటుకు అమ్ముకు నేటట్టుగా రైతులను పొమ్మనలేక పొగపెడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే ,అధికార యంత్రాంగం మేలుకొని, రైతులకు నష్టం వాటిల్లకుండా,వారికి ఇబ్బంది కలగనివ్వకుండా మక్కల కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల పార్టీ ఉపాధ్యక్షులు బత్తిని కుమారస్వామి ,గుర్రపు నరేష్ ,మండల నాయకులు వల్లే పర్వాతలు ,ములుక రాజేష్ ,కక్కెర్ల సమయ్య ,తిమ్మాపురం శివ ,భూమా నరేష్ ,బల్ల రాజు , బోళ్ల రాజశేఖర్ , శంకరయ్య పాల్గొన్నారు.

# విద్యార్థులకు రహదారి భద్రతపై పలు సూచనలు చేసిన ఎస్సై అనిల్ కుమార్





గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ 15

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం "అరైవ్ అలైవ్" రహదారి భద్రత ప్రచారంలో భాగంగా బుధవారం గంభీరావుపేట పోలీసులు ఆక్స్ఫర్డ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ దమ్మన్నపేట మోడల్ స్కూల్ విద్యార్థులకు రహదారి భద్రతపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమాన్ని గంభీరావుపేట పోలీస్ స్టేషన్ ఎస్సై అనిల్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది తో కలిసి నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కుటుంబ సభ్యులతో రోడ్డు భద్రత పట్ల అవగాహన పెంపొందించాలని సూచించారు. సుమారు 300 మంది విద్యార్థులు పాల్గొనగా ట్రాఫిక్ నియమాలు పాటించడం, హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ వినియోగం వంటి అంశాలపై అవగాహన కల్పించి, విద్యార్థులతో రహదారి భద్రత ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం వాణిజ్య ఒప్పందాల వల్ల స్థానిక రైతులకు తీరని నష్టం

భిక్కనూరు ఏప్రిల్ 15 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)




భిక్కనూరు మండల కేంద్రంలో మార్గమధ్యలో తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఇన్చార్జి రోషిని జైస్వాల్ ఆగి,వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమెరికాతో కుదుర్చుకున్న వాణిజ్య ఒప్పందల వల్ల స్థానిక రైతులకు తీరని నష్టం వాటిల్లుతుందని భారత జాతీయ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఇంచార్జి రోషిని జైస్వాల్ ఆందోళన వ్యక్తం చేశారు, కామారెడ్డిలో నిర్వహించిన సత్యాగ్రహ దీక్ష ముగిసిన అనంతరం ఆమె బయలుదేరుతూ భిక్కనూరు మార్గమధ్యంలో ఆగారు ఈసందర్భంగా స్థానిక కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఆమెకు ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు,అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో రోహిణి జైస్వాల్ మాట్లాడుతూ విదేశీ ఉత్పత్తుల దిగుమతి వల్ల దేశ రైతులకు గిట్టుబాటు ధర లభించకుండా పోతుందని విమర్శించారు,కేంద్ర ప్రభుత్వం కేవలం కార్పొరేట్ శక్తుల ప్రయోజనాల కోసమే ఇటువంటి ఒప్పందాలు చేస్తుందని మండిపడ్డారు,కాంగ్రెస్ పార్టీకి యువతే వెన్నుముక కానీ ప్రజా సమస్యల పరిష్కారంలో యువజన కాంగ్రెస్ శ్రేణులు సైనికుల పోరాడాలని పిలుపునిచ్చారు,యువత తలచుకుంటే సమాజంలో గొప్ప మార్పు సాధ్యమని పార్టీ సిద్ధాంతాలను గడపగడపకు తీసుకెళ్లడంలో యువత కీలకపాత్ర పోషించాలని ఆమె ఆక్షించారు, ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బల్యాల సుదర్శన్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు తిరుపతి భీమ్ రెడ్డి, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీరామ్ వెంకటేష్, ఉపసర్పంచ్ దుంపల మోహన్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు మైపాల్ రెడ్డి,నర్మల రామచంద్రం తుడుము స్వామి, విలియమ్స్, ప్రవీణ్, ప్రదీప్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ పట్టణంలో ఉచిత పెరుగన్నం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



మిర్యాలగూడ ప్రతినిధి//ఏప్రిల్ 15:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ పట్టణంలో బిఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో ప్రతిరోజు వేలాదిమందికి ఉచిత పెరుగన్నం పంపిణీ కార్యక్రమం కొనసాగుతుంది ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, అయన సతీమణి బత్తుల మాధవి ప్రారంభించారు. మిర్యాలగూడ పట్టణంలోని మున్సిపల్ కాంప్లెక్స్ ప్రాంగణంలో బిఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో ఈ ఉచిత పెరుగన్నం పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ప్రతిరోజు మధ్యాహ్నం సుమారు 3000 మందికి ఈ అన్నదానం చేస్తున్నారు. వేసవి తాపాన్ని తట్టుకోవడానికి పట్టణానికి వచ్చే గ్రామీణ ప్రజలకు, రైతులకు సహాయం అందించే లక్ష్యంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఎమ్మెల్యే సతీమణి బత్తుల మాధవి తెలిపారు. ఈ సేవలు జూన్ 2వ తేదీ వరకు కొనసాగుతాయని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఎంతోమంది ఉపశమనం లభిస్తుందని ముఖ్యంగా రోజువారి కూలీలు ప్రయాణికులకు ఇది ఎంతో మేలు చేస్తుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, వివిధ పార్టీ నాయకులు సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆగమోత్కూర్ అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్షం

మాడ్గులపల్లి/నల్గొండ/ఏప్రిల్ 15:(తెలంగాణ పత్రిక):-



దామరచర్ల ప్రాజెక్టు పరిధిలోగల మాడ్గులపల్లి మండలం లోని ఆగమోత్కూర్ అంగన్వాడీ కేంద్రంలో సీడీపీఓ ఆదేశానుసారం పోషణ పక్షం కార్యక్రమము నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ జ్.నాగమణి, సర్పంచ్ అండెమ్ రేణుకా మాట్లాడుతూ వెయ్యి రోజుల ప్రాముఖ్యత, గర్భిణీ స్త్రీల ఆహారము, బాలింతల ఆహారము, ఏడు నెలల నుండి రెండు సంవత్సరాలని లోపు పిల్లల ఆహారం గురించి తల్లులకు తెలియజేయడం జరిగింది. పోషక విలువలు గల మిల్లెట్స్ పప్పులు, బెల్లం ,మునగకాయలు మునగ ఆకుకూరలు, నువ్వులు, ఖర్జూరము, గుడ్లు ,పాలు ఎక్కువగా తల్లులు పిల్లలు తీసుకోవాలని తల్లులకు తెలియజేశారు. అనంతరం ప్రతిజ్ఞ, అన్నప్రసన్న, కిశోర బాలికలకు బాల్య వివాహాల గురించి వ్యాసరచన పోటీ నిర్వహించడం జరిగింది. వారికి బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్స్ జై నాగమణి, సర్పంచ్ రేణుకా, హై స్కూల్ టీచర్స్ నాగేష్, ఆనంద్, ఏ ఎన్ ఎం వనజాత, నర్సయ్య, ఉష, అంగన్వాడీ టీచర్స షా కీరా బాను, పద్మ, ఆయాలు, సోమమ్మ, స్వప్న తల్లులు పిల్లలు పాల్గొన్నారు.

# మద్యానికి బానిసై జీవితంపై విరక్తి చెంది ఇంట్లో ఆత్మహత్య

వెల్దుర్తిమండల ప్రతినిధి, ఏప్రిల్ 15 (తెలంగాణ పత్రిక):





వెల్దుర్తిమద్యానికి బానిసై జీవితంపై విరక్తి చెంది అక్క ఇంట్లో చీరతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన బుధవారం మాసాయిపేట మండల కేంద్రంలో చోటు చేసుకుంది. మాసాయిపేట గ్రామానికి చెందిన వల్లపు యాదగిరి 41 సంవత్సరాలు కూలి పని చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. గత కొద్ది రోజుల నుండి మద్యానికి బానిసై జీవితంపై విరక్తి చెంది తన అక్క ఇంట్లో చీరతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు మృతుని భార్య అనిత తెలిపారు. భార్య అనిత చేగుంట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు మేరకు ఎస్సై చైతన్యకుమార్ రెడ్డి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు. మృతునికి ఒక కూతురు కుమారుడు ఉన్నట్లు తెలిపారు.

# శంషాబాద్ పరిధిలో వివాహిత అదృశ్యం

రాజేంద్రనగర్ ప్రతినిధి, ఏప్రిల్ 15, తెలంగాణ పత్రిక.



వివాహిత అదృశ్యమైన సంఘటన రంగారెడ్డి జిల్లా శంషాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని పెద్దతుప్ర తండాకు చెందిన మూడవత్ శ్రీనివాస్ అనిత దంపతులు వీరికి నాలుగు సంవత్సరాల కుమారుడు జగదీష్ 11 నెలల కుమారుడు టిల్లు ఉన్నారు. సోమవారం నాడు కుటుంబ కలహాలతో భర్త తో గొడవపడి భర్తలేని సమయంలో ఇంట్లో నుంచి పుట్టింటికి వెళ్తున్నానని తన అత్తకు చెప్పి వెళ్లిన అనిత ఎక్కడికి వెళ్లిందో ఆచూకీ లభించకపోవడంతో కుటుంబ సభ్యులు చుట్టుపక్కల ప్రాంతాలలో వెతికినా బంధువులను సంప్రదించినా ఎటువంటి ఆచూకీ దొరకకపోవడంతో పోలీసులను ఆశ్రయించినట్లు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

# ఏఐసీసీఇన్చార్జి మీనాక్షి నటరాజన్ నికలిసిన మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి



కామారెడ్డి ,ఏప్రిల్ 15, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

హైదరాబాద్లోని ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ను బుధవారం కామారెడ్డి మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియహైదరాబాద్ లో మర్యాదపూర్వకంగా కలిసి కామారెడ్డి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు కృషి చేయాలనీ మీనాక్షి నటరాజన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుక వెళ్లాలని అకాంక్షించారు. కాంగ్రెస్ పథకాలు, అభివృద్ధి పనులు పొందుపరచడం సంతోషంగా ఉందని గడ్డం ఇందుప్రియని అభినందించారు.ఈ కార్యక్రమంలో, ఉపాధ్యక్షులు, పంపరి లక్ష్మణ్, మాజీ కౌన్సిలర్లు, పంపరి శ్రీనివాస్ ఉన్నారు.

# మిర్యాలగూడ పోలీస్ స్టేషన్ కు చేరిన ఓపెన్ పరీక్ష ప్రశ్నా పత్రాలు



మిర్యాలగూడ ప్రతినిధి//ఏప్రిల్ 15:(తెలంగాణ పత్రిక):-

ఈనెల 20వ తారీకు నుంచి ప్రారంభం కానున్న తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ సార్వత్రిక విద్యాపీఠం పదో తరగతి మరియు ఇంటర్ ప్రశ్న పత్రాలు బుధవారం మిర్యాలగూడ టౌన్ టు పోలీస్ స్టేషన్కు చేరాయి పేపర్ కస్టోడియన్లు గుడిపాటి కోటయ్య, నెప్రూాల, ఆధ్వర్యంలో చీఫ్ సూపర్డెంట్ డిపార్ట్మెంట్లో అధికారుల సమక్షంలో డిపార్ట్ డిపాజిట్ చేసి లాకప్ కు తాళం వేసి సీలువైనది ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ డిపార్ట్మెంట్ అధికారులు ఏలేటి వినోద్ కుమార్, బండా వెంకటరెడ్డి, అశోక్ కుమార్, కృష్ణ కాంత్, వెంకన్న, అమరేంద్రరెడ్డి, కర్నాటి శ్రీనివాస్, బొడ్డు సైదులు, నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థుల ను సన్మానించిన సర్పంచ్



కామారెడ్డి , ఏప్రిల్ 15,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా దోమకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు గ్రామ సర్పంచ్ ఐరేనీ నర్సయ్య ఆధ్వర్యంలో బుధవారం కళాశాల ప్రిన్సిపల్ శంకర్ కళాశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. శ్రద్ధతో చదివి దోమకొండ పేరు నిలబెట్టాలని తల్లిదండ్రుల గుర్తించాలని సర్పంచ్ విద్యార్థులకు సూచించారు.

## రోడ్డు ప్రమాదంలో మహ్మద్ జావీద్ మృతి కాంగ్రెస్ నేతల ఘన నివాళి

ఏప్రిల్ 15,( తెలంగాణ పత్రిక)



ఈరోజు జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన కాంగ్రెస్ పార్టీ ఖమ్మం నగర మాజీ అధ్యక్షుడు, పీసీసీ మెంబర్ మహ్మద్ జావీద్ భౌతికకాయాన్ని వారి నివాసంలో సందర్శించి, రాష్ట్ర నాయకులు డాక్టర్ శ్రీ తుమ్మల యుగంధర్ పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జావీద్ మరణం పార్టీకి తీరని లోటని, ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.ఐఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మేయర్ పునుకొల్లు నీరజ సీనియర్ నాయకులు మానుకొండ రాధాకిషోర్ మాజీ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్, ఖమ్మం నగర కాంగ్రెస్ అధ్యక్షుడు నాగండ్ల దీపక్ చౌదరి జిల్లా నాయకులు సాధు రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ హ్యుమానిటేరియన్ అవార్డు 2026 ను అందుకున్న కడవెండి వేణుగోపాల్



ఏప్రిల్ 15,( తెలంగాణ పత్రిక)

ఎక్సెల్ 16th , యాన్యువల్ డిస్టిక్ కన్వెన్షన్ లయన్ . మదన్ మోహన్ రేపాల అధ్యక్షతన నల్లగొండలో అత్యంత వైభవంగా నిర్వహించిన కార్యక్రమంలో సమాజానికి నిస్వార్ధంగా సేవలు అందిస్తున్న వారిలో కొందరికి అవార్డులు ఇవ్వడం జరిగినది . ఖమ్మం జిల్లా నుండి డా. కడవెండి వేణుగోపాల్ ప్రముఖ సామాజికవేత్త పర్యావరణ మిత్ర జాతీయ అవార్డు గ్రహీత వీరికి లయన్స్ హ్యుమానిటేరియన్ అవార్డు 2026 ఇవ్వడం జరిగినది . వాడి పారవేసే ప్లాస్టిక్ నివారణ కోసం చేస్తున్న కృషికి గాను మరియు మొక్కలు నాటుట , వాటిని సంరక్షించుట వీరు చేస్తున్న సేవలకు గాను అవార్డు రావడం పట్ల పలువురు అభినందించారు.

## ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాలలో సత్తా చాటిన మెంటం ఐశ్వర్య

ఏప్రిల్ 15,( తెలంగాణ పత్రిక)



తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసినటువంటి ఇంటర్మీడియట్ ప్రథమ ద్వితీయ సంవత్సర ఫలితాలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాలేజ్ గురుకులంలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న మెంటం ఐశ్వర్య 1000/982 మార్కులతో సత్తా చాటింది . ఈ సందర్భంగా తనను తల్లిదండ్రులు ఉపాధ్యాయులు బంధుమిత్రులు అభినందించడం జరిగింది

## సబ్ స్టేషన్లకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

-ఎమ్మెల్యే అభ్యర్థన మేరకు నియోజకవర్గానికి డివిజనల్ కార్యాలయం మంజూరు

తెలంగాణ పత్రిక/దమ్మపేట(ఏప్రిల్ 15)





అశ్వారావుపేట నియోజకవర్గ పరిధిలో గల దమ్మపేట మండలంలో జగ్గారం, మల్లారం గ్రామాల్లో నిర్మించబడే రెండు సబ్ స్టేషన్లకు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క బుధవారం ఎమ్మెల్యే జారె ఆదినారాయణ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అశ్వారావుపేట నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని, అందులో భాగంగానే ఉప ముఖ్యమంత్రి చొరవతో కరెంట్ వెలుగులు నింపేందుకు విద్యుత్ సబ్ స్టేషన్ ల ఏర్పాటుకు శంకుస్థాపన చేసుకుంటున్నాం అని, గండుగులపల్లి మోడల్ సోలార్ విలేజ్ కి 23 కోట్ల రూపాయలు మరియు శంకుస్థాపన చేస్తున్న ఈ రెండు సబ్ స్టేషన్లకు 5 కోట్ల రూపాయలను డిప్యూటీ సీఎం శాంక్షన్ చేశారు అని, దమ్మపేట మండలంలో పామ్ ఆయిల్ తోటలు ఎక్కువగా ఉండి లోడ్ ఎక్కువ పడి వ్యవసాయ రైతులకు అంతరాయంని గుర్తించి సబ్ స్టేషన్ల నిర్మాణం చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే తెలియజేశారు. ప్రతీ గ్రామానికి నాణ్యమైన కరెంట్ తో పాటు ఉచితంగా కరెంట్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వందే అన్నారు. ఉప ముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో నాణ్యమైన కరెంట్ ఇచ్చేందుకు కావాల్సిన అన్ని చర్యలు తీసుకున్నాము అన్నారు, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అందించే పథకాలతో పాటు అమలు చేయబోయే పథకాలను తెలియజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గానికి నూతన డివిజనల్ ఆఫీసు, నూతన కరెంట్ స్థంబాలు మరియు ఇండ్ల పై గల కరెంట్ లైన్ల తొలగింపు కూడా ఉత్తర్వులు జారీ చేశాం అని చెప్పి, నెల వ్యవధిలో మరోమారు అశ్వారావుపేట నియోజకవర్గ పరిధిలో గల పలు శంకుస్థాపన మరియు ప్రారంభోత్సవాలకు వచ్చే పని ఉంది అని ముగించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగామయి, జిల్లా కలెక్టర్ అంకిత్, ఎస్.పి రోహిత్ రాజు, ఎన్.పి.డి.సి.ఎల్ సి.ఎం.డి, అధికారులు, జూపల్లి రమేష్, వీరభద్రరావు, వాసం శ్రీను, కక్కిరాల రమేష్, చిన్నశెట్టి యుగంధర్, పగడాల రమాదేవి రాంబాబు, కే.వి సత్యనారాయణ, కొయ్యల అచ్యుతరావు, బొల్లికొండ నాగేశ్వరరావు, కాసాని నాగప్రసాద్, బొల్లికొండ ప్రభాకర్, కాకా రమేష్, పసుమర్తి పెద్దబాబు, పానుగంటి లక్ష్మణ్ గౌడ్, వనమాల శ్రీనివాసరావు, అన్నవరపు నాగేంద్రరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సేవే మార్గం: సేవే లక్ష్యం:

-ఘనంగా పల్లా జన్మదిన వేడుకలు
-పేదలకు పండ్లు వస్త్రాలు పంపిణీ

ఖమ్మం ఏప్రిల్ 15,( తెలంగాణ పత్రిక)







ఖమ్మం నగరం: ప్రజా బాంధవుడు పేదల పక్షపాతి ప్రముఖ సమాజ సేవకుడు పల్లా కిరణ్ పుట్టినరోజు సందర్భంగా పల్లా కిరణ్ సైన్యం ఆధ్వర్యంలో అనాధలకు నిరుపేదలకు అభాగ్యులకు వృద్ధులకు పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు వారి మధ్యలోనే పుట్టినరోజు వేడుకలు నీర్వహించడం జరిగింది. స్థానిక ఖమ్మం నగరంలో ప్రముఖ సమాజ సేవకుడు పల్లా కిరణ్ పుట్టినరోజు సందర్భంగా పల్లా కిరణ్ బాటలో నడుస్తూ.. పల్లా కిరణ్ సైన్యం ఆధ్వర్యంలో సెయింట్ మేరీస్, అనాథ బాలికల ఆశ్రమంలో అనాధ పిల్లల సమక్షంలో బర్త్ డే కేక్ కట్ చేసి, పిల్లలకు రుచి కరమైన అల్పాహారం ఏర్పాటు చేయడం జరిగింది. మిషన్ హాస్పిటల్ ప్రాంగణంలో అనాధ వృద్ధుల ఆశ్రమంలో వృద్ధులకు ఉచితంగా కాటన్ చీరలు పంపిణీ చేయడం జరిగింది అనంతరం గవర్నమెంట్ హాస్పిటల్లో క్షయ (టిబి) క్యాన్సర్ వ్యాధులతో బాధపడు తున్న నిరుపేద పేషెంట్స్ కు పండ్లు పంపిణీ. చేయడం జరిగింది. అదేవిధంగా రోడ్డు పక్కన గుడిసెలు వేసుకొని నివసిస్తున్న ఎవరూ లేని నిరుపేద మహిళలకు బియ్యం నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లిపల్లా కిరణ్ సైన్యం సభ్యులు 50 మంది వరకు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పల్లా కిరణ్ సైన్యం సభ్యులను ప్రశంసలు కురిపిస్తూ ధన్యవాదాలు తెలిపారు ఈ సందర్భంగా లిపల్లా కిరణ్ మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా వివిధ వర్గాల ప్రజల కోసం అనేక సేవా కార్యక్రమాలు ఉదాహరణకు సంవత్సరానికి 2 సార్లు ఉచిత మోగా వైద్య శిబిరం నిర్వహించుట కరోనా సమయంలో 3000 మందికి మామిడికాయ పచ్చడి పంపిణీ ప్రైవేటు టీచర్స్, పేదలకు బియ్యం నిత్యవసర సరుకులు పంపిణీ వరదల సమయంలో నిత్యం అందుబాటులో ఉంటూ వరద బాధితులకు ఆహారం నీరు నిత్యవసర సరుకులు, బట్టలు పంపిణి ఇలా అన్ని వర్గాల ప్రజలకు అనేక సందర్భాల్లో అన్న దానాలు నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు ప్రాథమిక, ఉన్నత విద్య కొరకు ఆర్థిక సహాయం వృద్ధులకు వికలాంగులకు మహిళలకు అనాధ బాలబాలికలకు, యువతకు నిత్యం అనేక విధాలుగా అండగా ఉంటూ సహాయ సహకారాలు అందిస్తు అండగా ఉండడం సంతోషంగా ఉన్నదని వ్యక్తం చేశారు.

## అందరికీ అన్నం పెట్టి ఆకలి తీర్చడమే ప్రభుత్వ లక్ష్యం





-డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ.

ఏప్రిల్ 15,( తెలంగాణ పత్రిక)



ప్రకాశం జిల్లా దర్శి పట్టణం, కురిచేడు రోడ్డు లో బుధవారం అన్నా క్యాంటీన్ ను దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ప్రారంభించారు. వారితో పాటు టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ , మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు, దర్శి మండల తహసీల్దార్ శ్రవణ్ కుమార్ , దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి ఏ.ఎం.సి చైర్మన్ దారం నాగవేణి - సుబ్బారావు , దర్శి, దర్శి మున్సిపల్ ఇంచార్జి కమిషనర్జ శ్రీరామమూర్తి తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమరావతి లో 62 అన్నా క్యాంటీన్లను వర్చువల్ గా ప్రారంభించారు. అందులో మన దర్శి ఉండడం చాలా ఆనందంగా ఉందని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. పేద, మధ్యతరగతి ప్రజల ఆకలితిచ్చేందుకు అన్నా క్యాంటీన్లు ఒక వరం అన్నారు. ఐదు రూపాయలకే అందరికీ శుభ్రమైన భోజనం అందించడం ఆనాడు ఎన్టీఆర్ అందరికీ ఆకలి తీర్చాలన్న లక్ష్యంతో ఏర్పాటు చేశారు అదే స్ఫూర్తిని కొనసాగిస్తూ మన కూటమి ప్రభుత్వం ఇప్పటికే రెండు వందల అరవై ఐదు అన్నా క్యాంటీన్లో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించడం చాలా గొప్ప విషయంగా చెప్పవచ్చు. మంచి చేసే ప్రభుత్వంలో అందరికీ మంచి జరగాలన్న సంకల్పంతో కూడు, గుడ్డ, నీడ లక్ష్యంగా మౌలిక సదుపాయాలు కల్పనే ధ్యేయంగా ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తూ ముందుకు వెళు తున్నామని అందులో భాగంగా ఈరోజు అన్నా క్యాంటీన్ దర్శి ప్రజలకు అందించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ మంచి కార్యక్రమాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని డాక్టర్ లక్ష్మీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో తాళ్లూరు ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, దర్శి పట్టణ టిడిపి అధ్యక్షులు పిల్లలచెరువు సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు మేడగం వెంకటేశ్వర రెడ్డి, కూరపాటి శ్రీను, పిడతల నెమిలయ్య, మోడీ ఆంజనేయులు, ఒంగోలు పార్లమెంటు టిడిపి ఉపాధ్యక్షులు కాట్రాజ్ నాగరాజు , బిజెపి రాష్ట్ర సాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్ మాడపాకుల శ్రీనివాసరావు, నాగులపాటి శివకోటేశ్వర రావు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గం లోని వివిధ హోదాల్లో ఉన్న టిడిపి నాయకులు, దర్శి మున్సిపల్ వైస్ చైర్మన్ గర్నిపూడి స్టివెన్, శోభరణి, కౌన్సిలర్లు, గ్రామ పార్టీ అధ్యక్షులు, క్లస్టర్లు, యూనిట్ ఁ బూత్ ఇంచార్జ్ లు, మహిళలు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

# బిజినెస్

# ఇరాన్-అమెరికా ఉద్రిక్తతలు తగ్గుముఖం... భారీ లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

తెలంగాణ పత్రిక ఏప్రిల్ 15

అంతర్జాతీయంగా నెలకొన్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టడంతో దేశీయ స్టాక్ మార్కెట్లు భారీ లాభాలను నమోదు చేశాయి. ఇరాన్‌తో వివాదం ముగింపు దశకు వస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సూచించడంతో మదుపర్ల సెంటిమెంట్ బలపడింది. దీంతో మార్కెట్లో కొనుగోళ్ల జోరు కనిపించింది. ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 1,264 పాయింట్లు లాభపడి 78,111.24 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 388.65 పాయింట్లు పెరిగి 24,231.30 వద్ద ముగిసింది. ఈ ర్యాలీ కేవలం హెవీవెయిట్ షేర్లకే పరిమితం కాలేదు. మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు కూడా ప్రధాన సూచీలను మించి రాణించాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ 2.20 శాతం, నిఫ్టీ స్మాల్‌క్యాప్ 2.35 శాతం మేర లాభపడ్డాయి. రంగాలవారీగా చూస్తే, నిర్మాణ రంగ షేర్లు అత్యధికంగా లాభపడ్డాయి. ఐటీ, మీడియా రంగాల్లోనూ కొనుగోళ్ల ఆసక్తి కనిపించింది. అయితే, ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ సూచీ మాత్రం వెనుకబడింది. సాంకేతిక విశ్లేషకుల ప్రకారం, నిఫ్టీకి 24,300-24,400 స్థాయిలు కీలక నిరోధక జోన్‌గా ఉన్నాయి. ఈ స్థాయిని నిఫ్టీ బలంగా దాటితే 24,800-25,000 వైపు ర్యాలీ కొనసాగే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. కిందకు వస్తే, 24,000 వద్ద తక్షణ మద్దతు ఉండగా, 23,900-23,800 మధ్య బలమైన



మద్దతు లభించవచ్చని తెలిపారు. మరోవైపు, అంతర్జాతీయ సానుకూల పరిణామాల తో రూపాయి కూడా బలపడింది. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 93.36 వద్ద ట్రేడ్ అయింది. గత రెండు రోజులుగా ముడిచమురు ధరలు తగ్గడం రూపాయికి కలిసివచ్చింది. బ్యారెల్ ధర 94-95 డాలర్ల శ్రేణికి దిగిరావడంతో భారత్ దిగుమతుల బిల్లుపై ఒత్తిడి తగ్గింది.

## అమెరికా-ఇరాన్ టెన్షన్ కూల్.. మార్కెట్లలో భారీ జోష్



తెలంగాణ పత్రిక ఏప్రిల్ 15

అమెరికా, ఇరాన్ మధ్య భౌగోళిక ఉద్రిక్తతలు తగ్గుముఖం పడతాయన్న సంకేతాలతో దేశీయ స్టాక్ మార్కెట్లు భారీ లాభాలతో ప్రారంభమయ్యాయి. ఇన్వెస్టర్ల సెంటిమెంట్ బలపడటంతో సూచీలు పరుగులు పెట్టాయి. ఉదయం ట్రేడింగ్‌లో సెన్సెక్స్ 1303 పాయింట్లు (1.70%) పెరిగి 78,150.54 వద్దకు చేరగా, నిఫ్టీ 392 పాయింట్లు (1.61%) లాభపడి 24,237.70 వద్ద ట్రేడ్ అయింది. ఇరాన్‌తో వివాదం ముగింపు దశకు రావొచ్చని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సూచించడంతో ప్రపంచ మార్కెట్లలో స్థిరత్వం వస్తుందన్న ఆశలు పెరిగాయి. ఈ సానుకూల పరిణామం భారత మార్కెట్లకు మంచి ఊపునిచ్చింది. దీంతో మార్కెట్లలో అస్థిరతను సూచించే ఇండియా వొలటిలిటీ ఇండెక్స్ (వీఐఎక్స్) ఏకంగా 15.4 శాతం తగ్గి 17.34 స్థాయికి పడిపోయింది. ఇది సమీప భవిష్యత్తులో మార్కెట్లలో అనిశ్చితి తగ్గుతుందని సూచిస్తోంది. ఫ్రంట్‌లైన్ సూచీలతో పాటు బ్రాడర్ మార్కెట్లు కూడా రాణించాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు వరుసగా 2.09%, 2.10% మేర లాభపడ్డాయి. రంగాలవారీగా చూస్తే, పీఎస్‌యూ బ్యాంకులు, ఐటీ షేర్లలో కొనుగోళ్ల ఉత్సాహం కనిపించగా, ఫార్మా రంగం మాత్రం వెనుకబడింది. మరోవైపు, ఆసియా సెషన్‌లో ముడి చమురు ధరలు తగ్గడం కూడా సానుకూలాంశంగా మారింది. బ్రెంట్ క్రూడ్ ఫ్యూచర్స్ ధర 0.36% తగ్గి బ్యారెల్‌కు 94.45 డాలర్లకు చేరింది.

## హెల్త్‌కేర్ కంపెనీలకు క్యూ4లో మిశ్రమ ఫలితాలు.. ఆదాయం పెరిగినా లాభాల డౌన్

తెలంగాణ పత్రిక ఏప్రిల్ 15

భారత ఆరోగ్య సంరక్షణ (హెల్త్‌కేర్) రంగంలోని కంపెనీలకు గత ఆర్థిక సంవత్సరం నాలుగో త్రైమాసికం మిశ్రమ ఫలితాలను అందించనుంది. ఈ త్రైమాసికంలో కంపెనీల ఆదాయంలో అధిక సింగిల్-డిజిట్ వృద్ధి నమోదయ్యే అవకాశం ఉన్నప్పటికీ, వాటి లాభదాయకత, నికర ఆదాయం గణనీయంగా క్షీణించవచ్చని ప్రముఖ అనలిటిక్స్ సంస్థ 'సిస్టమాటిక్స్' తన నివేదికలో వెల్లడించింది. నివేదిక అంచనాల ప్రకారం, ఫార్మా కంపెనీల ఆదాయంలో సగటున 12 శాతం వృద్ధి కనిపించినా, ఎబిటాలో కేవలం 3.6 శాతం పెరుగుదల మాత్రమే ఉంటుంది. ఇక నికర లాభాల్లో ఏకంగా 14 శాతం క్షీణత నమోదయ్యే అవకాశం ఉంది. ఇందుకు ప్రధాన కారణం క్యాన్సర్ చికిత్సలో వాడే 'జెనరిక్ రెవ్లిమిడ్' అనే ఔషధం పై పలు భారతీయ కంపెనీలు ప్రత్యేక హక్కులను కోల్పోవడమే. దీని ప్రభావం ముఖ్యంగా డాక్టర్ రెడ్డీస్, జైడస్, సిప్లా, సన్ ఫార్మా వంటి దిగ్గజ సంస్థలపై స్పష్టంగా కనిపించనుంది. ఇదే సమయంలో, లాన్రియోటైడ్ అనే మరో ఔషధం సరఫరాలో అంతరాయాల కారణంగా సిప్లా మరిన్ని ఇబ్బందులు ఎదుర్కోవచ్చని నివేదిక పేర్కొంది. అలాగే, మిరాబెగ్రాన్ సంబంధిత రాయల్టీ చెల్లింపుల వల్ల లూపిన్, జైడస్ కంపెనీల మార్జిన్లపై ఒత్తిడి పెరగవచ్చని అంచనా వేసింది. అన్నింటికంటే ముఖ్యంగా, డాక్టర్ రెడ్డీస్



ఆదాయంలో జెనరిక్ రెవ్లిమిడ్ వాటా అధికంగా ఉన్నందున, ఆ సంస్థ లాభాల్లో అత్యంత భారీ క్షీణత నమోదయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించింది. మరోవైపు, అమెరికా-ఇరాన్ మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతల ప్రభావం కూడా ఈ రంగంపై పడనుంది. రవాణా ఛార్జీలు, ముడిసరుకుల ధరలు పెరగడం ప్రతికూలంగా మారితే, డాలర్‌తో రూపాయి మారకం విలువ అనుకూలంగా ఉండటం కొంత ఉపశమనం కలిగించవచ్చు. ఈ ఉద్రిక్తతలు ఇలాగే కొనసాగితే, ముడిసరుకుల ధరల భారాన్ని ఏపీఐ (యాక్టివ్ ఫార్మాస్యూటికల్ ఇంగ్రీడియంట్) తయారీదారులు ఫార్ములేషన్ కంపెనీలకు బదిలీ చేసే అవకాశం ఉంది.

# లాహోర్ దాడి ఘటన.. ఇప్పటికీ తన శరీరంలో దాడి తాలూకు శకలాలు ఉన్నాయన్న సంగక్కర

తెలంగాణ పత్రిక ఏప్రిల్ 15

శ్రీలంక క్రికెట్ దిగ్గజం, మాజీ కెప్టెన్ కుమార సంగక్కర.. 17 ఏళ్ల క్రితం తమ జట్టు పై జరిగిన ఉగ్రదాడిని గుర్తుచేసుకుంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. 2009లో లాహోర్‌లో పాకిస్థాన్‌తో టెస్ట్ మ్యాచ్ సందర్భంగా జరిగిన ఆ భయానక దాడి తన జీవిత దృక్పథాన్నే పూర్తిగా మార్చేసిందని ఆయన భావోద్వేగంగా వెల్లడించారు. ఇటీవల ఓ పాడ్‌కాస్ట్‌లో మాట్లాడుతూ ఆయన ఆనాటి భయానక క్షణాలను పంచుకున్నారు. 2009 మార్చి 3న లాహోర్‌లోని గడ్డాఫీ స్టేడియం సమీపంలో శ్రీలంక జట్టు బస్సుపై ఉగ్రవాదులు మెరుపుదాడి చేశారు. ఈ ఘటనలో 8 మంది ప్రాణాలు కోల్పోగా, సంగక్కర, అజంతా మెండిస్, తిలాన్ సమరవీర సహా పలువురు శ్రీలంక ఆటగాళ్లు గాయపడ్డారు. ఈ దాడి కారణంగా పాకిస్థాన్‌లో చాలా ఏళ్లపాటు అంతర్జాతీయ క్రికెట్ నిలిచిపోయింది. దాడికి ముందు జరిగిన ఓ సంఘటనను సంగక్కర గుర్తుచేసుకున్నాడు. “మేము మ్యాచ్ మూడో రోజు గ్రౌండ్‌కు బయలుదేరాం. బస్సులో ముందు సీట్లో కూర్చున్న ఓ ఫాస్ట్ బౌలర్, 'ఈ ఫ్లాట్ పిచ్‌లపై బౌలింగ్ చేసి నా నడుం విరిగిపోతోంది. ఓ బాంబు పేలితే హాయిగా ఇంటికి వెళ్లిపోవచ్చు' అని సరదాగా అన్నాడు. ఆ మాట అన్న నిమిషం కూడా గడవకముందే మా బస్సుపై దాడి జరిగింది“ అని సంగక్కర తెలిపాడు. ఆ దాడిలో తాను గాయపడ్డానని, ఇప్పటికీ తన కుడి వైపు శరీరంలో శ్రాప్‌నెల్ (తుపాకీ గుళ్ల శకలాలు) ఉందని సంగక్కర వెల్లడించారు. “నాకు ఎప్పుడూ పీడకలలు రాలేదు. కానీ, ఆ ఘటన శ్రీలంకలో అప్పుడు జరుగుతున్న అంతర్యుద్ధ పరిస్థితులపై నాకు గొప్ప అవగాహనను, కృతజ్ఞతాభావాన్ని ఇచ్చింది. మాకు





కేవలం రెండు నిమిషాల పాటు ఆ భయానక అనుభవం ఎదురైతేనే అది ప్రపంచవ్యాప్తంగా పెద్ద వార్త అయింది“ అని అన్నాడు. కొన్ని వారాల తర్వాత కొలంబోలో జరిగిన ఓ సంఘటన తనను మరింతగా కదిలించిందని సంగక్కర వివరించారు. “నేను కారులో వెళ్తుండగా ఓ సైనికుడు ఆపి, 'మీకు అలా జరిగినందుకు చాలా బాధపడ్డాం' అన్నాడు. 'ఇలాంటివి మీకు, మీ సైనికులకు రోజూ జరుగుతాయి కదా' అని నేను బదులిచ్చాను. దానికి ఆ సైనికుడు, 'అవును, కానీ మేము దానికోసమే సైన్యంలో చేరాం' అని చెప్పాడు. ఆ మాటలతో నేను నిశ్చేష్టుడనయ్యాను. డబ్బు తీసుకుని మేం ఆడేది ఒక ఆట. రెండు నిమిషాల అనుభవానికే మమ్మల్ని హీరోలుగా చూశారు. కానీ, 26 ఏళ్లుగా ఆ నరకాన్ని అనుభవించిన ప్రజలు, సైనికుల గురించి ఆలోచించాను. ఆ క్షణం నాలో అపారమైన మార్పు తీసుకొచ్చింది“ అని సంగక్కర తెలిపాడు.

## కెప్టెన్ అజింక్యా రహానేకు డబుల్ ట్రబుల్.. ఓటమికి తోడు రూ.12 లక్షల జరిమానా

తెలంగాణ పత్రిక ఏప్రిల్ 15

ఐపీఎల్ 2026 సీజన్‌లో వరుస ఓటములతో సతమతమవుతున్న కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్) కెప్టెన్ అజింక్యా రహానేకు మరో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్‌కే)తో మంగళవారం జరిగిన మ్యాచ్‌లో స్లో ఓవర్ రేట్ కారణంగా అతనికి ఐపీఎల్ నిర్వాహకులు రూ.12 లక్షల భారీ జరిమానా విధించారు. ఈ సీజన్‌లో ఇప్పటివరకు ఆడిన ఐదు మ్యాచ్‌లలో ఒకటి వర్షం కారణంగా రద్దు కాగా, నాలుగింట కేకేఆర్ ఓటమి పాలవడం గమనార్హం. చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో రహానే సేన నిర్ణీత సమయంలో ఓవర్లు పూర్తి చేయడంలో విఫలమైంది. ఇది ఐపీఎల్ ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించడమేనని ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ పేర్కొంది. ఈ సీజన్‌లో కేకేఆర్ జట్టుకు ఇది మొదటి తప్పిదం కావడంతో కెప్టెన్ రహానేకు రూ.12 లక్షల జరిమానాతో సరిపెట్టినట్లు ఓ ప్రకటనలో స్పష్టం చేసింది. ఇక మ్యాచ్ విషయానికొస్తే, చెన్నై బౌలర్లు నూర్ అహ్మద్ మూడు వికెట్లతో, అన్షుల్ కంబోజ్ రెండు వికెట్లతో చెలరేగడంతో కోల్‌కతా మరో ఓటమిని



మూటగట్టుకుంది. ఈ విజయంతో చెన్నై జట్టు ఈ సీజన్‌లో రెండో గెలుపును నమోదు చేసుకుని, 4 పాయింట్లతో పట్టికలో ఎనిమిదో స్థానానికి చేరింది. మరోవైపు ఒక్క విజయం కూడా లేకుండా రహానే నాయకత్వంలోని కోల్‌కతా జట్టు పాయింట్ల పట్టికలో అట్టడుగున నిలిచింది.

# స్పోర్ట్స్

## రోహిత్ శర్మ హెల్త్ రిపోర్ట్.. ఆడే విషయంలో తుది నిర్ణయాన్ని రోహిత్ శర్మకే



తెలంగాణ పత్రిక ఏప్రిల్ 15

ఐపీఎల్ లో భాగంగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో జరిగిన మ్యాచ్‌లో బ్యాటింగ్ చేస్తుండగా స్టార్ బ్యాట్స్ మెన్ కుడి హ్యామ్‌స్ట్రింగ్ గాయానికి గురై, రిటైర్డ్ హర్ట్‌గా మైదానాన్ని వీడిన సంగతి తెలిసిందే. తాజాగా రోహిత్ మెడికల్ రిపోర్టులు వెలువడ్డాయి. ఆదివారం రాత్రి నిర్వహించిన ప్రాథమిక స్కాన్ రిపోర్ట్స్‌లో రోహిత్ కండరాలకు ఎలాంటి తీవ్రమైన గాయం లేదా చీలిక ఉన్నట్లు ఆధారాలు లభించలేదు. ఇది ముంబై అభిమానులకు పెద్ద ఊరటనిచ్చే అంశం. అయితే, ఈ నివేదిక ఇంకా అసంపూర్తిగా ఉందని, కండరాల పట్టివేత లేదా ఇతర అంతర్గత సమస్యలను గుర్తించడానికి మరికొన్ని పరీక్షలు అవసరమని వైద్య బృందం భావిస్తోంది. మరోవైపు, నిన్న జరిగిన జట్టు ప్రాక్టీస్ సెషన్స్‌కు రోహిత్ శర్మ హాజరుకాలేదు. గాయం తీవ్రత పెరగకుండా జాగ్రత్తగా ఉండాలనే ఉద్దేశంతోనే ఆయన ప్రాక్టీస్‌కు దూరంగా ఉన్నట్లు తెలుస్తోంది. రేపు వాంఖడే స్టేడియంలో పంజాబ్ కింగ్స్ తో జరగబోయే మ్యాచ్‌లో రోహిత్ ఆడటంపై ఇంకా సందిగ్ధత కొనసాగుతోంది. రోహిత్ ప్రాముఖ్యత దృష్ట్యా, పంజాబ్ మ్యాచ్‌లో ఆయనను ఆడించి రిస్క్ తీసుకోవడం కంటే, విశ్రాంతి నివ్వడమే ఉత్తమమని మేనేజ్మెంట్ భావిస్తోంది. అయితే, తాజా సమాచారం ప్రకారం, ఈ మ్యాచ్‌లో ఆడాలా? వద్దా? అనే దానిపై తుది నిర్ణయాన్ని మేనేజ్మెంట్ రోహిత్ శర్మకే వదిలేసింది. పూర్తి రిపోర్టులు వచ్చిన తర్వాత రోహిత్ తన శారీరక ఫిట్‌నెస్‌ను బట్టి నిర్ణయం తీసుకోవచ్చని సమాచారం. ఈ ఐపీఎల్ సీజన్‌లో రోహిత్ శర్మ ఇప్పటివరకు 4 మ్యాచ్‌ల్లో 137 పరుగులు చేశాడు. కేకేఆర్‌పై 78 పరుగులతో అద్భుత ఫామ్‌లో ఉన్న రోహిత్, కీలకమైన సమయంలో గాయపడటం ముంబై జట్టుకు కొంత ఆందోళన కలిగించే విషయమే. బీసీసీఐ మెడికల్ టీమ్ కూడా టీ20 ప్రపంచకప్‌ను దృష్టిలో ఉంచుకుని ఆయన ఫిట్‌నెస్‌ను నిశితంగా గమనిస్తోంది.

# అవకాశం వస్తే చిరంజీవి సినిమాలో విలన్‌గా చేస్తా: ‘ఎఫ్.సి.ఏ‘ మీట్ ది ప్రెస్‌లో హీరో రాజశేఖర్

తెలంగాణ పత్రిక ఏప్రిల్ 15



ఒకప్పుడు యాంగ్రీ హీరోగా వెండితెరను ఏలిన డా. రాజశేఖర్ తో హైదరాబాద్ ఫిల్మ్ క్రిటిక్స్ అసోసియేషన్ ‘మీట్ ది ప్రెస్‘ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఇటీవల విడుదలైన ‘బైకర్‘ చిత్రంలో ఆయన ప్రదర్శించిన నటనకు గుర్తింపుగా ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు ప్రభు, అధ్యక్షుడు జె.వి. బత్తుల ప్రసాద్‌రావు, కార్యదర్శి సురేష్ కొండేటి, కోశాధికారి భరద్వాజ తదితరులు రాజశేఖర్‌కు పుష్పగుచ్ఛం అందించి, సన్మాన పత్రంతో గౌరవించారు. ఈ కార్యక్రమానికి రాజశేఖర్‌తో పాటు ఆయన అర్ధాంగి జీవిత కూడా హాజరయ్యారు. సన్మానం స్వీకరించిన అనంతరం రాజశేఖర్ మాట్లాడుతూ.. ‘బైకర్‘ చిత్రంలోని తన పాత్రకు మంచి స్పందన రావడం సంతోషంగా ఉందన్నారు. “విజయం చూసి చాలా రోజులైంది. ఈ విజయం నాకు చాలా ఆనందాన్నిచ్చింది. ఇతర అవార్డులతో పోలిస్తే క్రిటిక్స్ అసోసియేషన్ ఇచ్చే గౌరవం నాకు చాలా పెద్దది“ అని ఆయన భావోద్వేగంగా చెప్పారు. ‘అంకుశం‘ సినిమాకు ముందు, ఇప్పుడు ‘బైకర్‘కు ముందు యాక్సిడెంట్ జరగడం, ఆ తర్వాత సినిమాలు హిట్టవ్వడం యాదృచ్ఛికమని, తదుపరి చిత్రం కూడా విజయం సాధిస్తుందని నమ్మకం వ్యక్తం చేశారు. జీవిత రాజశేఖర్ మాట్లాడుతూ.. మీడియా తమ కుటుంబానికి ఎప్పుడూ అండగా నిలిచిందని అన్నారు. అయితే, ఈ మధ్య కాలంలో సోషల్ మీడియాలో వచ్చే వార్తల వల్ల జర్నలిజంపై కొంత గందరగోళం ఏర్పడుతోందని అభిప్రాయపడ్డారు. రాజశేఖర్‌కు ఎన్నో అవకాశాలు వస్తున్నప్పటికీ, తనకు నచ్చిన, స్ఫూర్తినిచ్చే పాత్రల కోసమే ఎదురుచూస్తున్నారని ఆమె స్పష్టం చేశారు. సీనియర్ జర్నలిస్టులు ప్రభు, మోహన్ గోటేటి, బాలరెడ్డి, గిరిధర్, ట్రేడ్ గైడ్ వెంకటేశ్వరరావు, జనార్దన్ రెడ్డి తదితరులు మాట్లాడుతూ రాజశేఖర్‌తో తమకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. ‘అంకుశం‘, ‘అల్లరి ప్రియుడు‘ వంటి చిత్రాలతో స్టార్‌డమ్ సాధించినా ఆయనలో ఏమాత్రం గర్వం ఉండదని, అందరితో ఎంతో ఆప్యాయంగా కలిసిపోతారని కొనియాడారు. ఆయనది కల్లాకపటం లేని మనసని, ఆయన కెరీర్‌లో జీవిత పాత్ర ఎంతో కీలకమని ప్రశంసించారు. ఈ సందర్భంగా మీడియా అడిగిన ప్రశ్నలకు రాజశేఖర్ ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. మంచి కథ వస్తే స్టార్ హీరో చిరంజీవి చిత్రంలోనైనా విలన్‌గా నటించడానికి సిద్ధమని ప్రకటించారు. ప్రస్తుతం పవన్ సాధినేని దర్శకత్వంలో ఒక సినిమా, ఐ.వి. శశి కుమారుడి దర్శకత్వంలో మరో సినిమా చేస్తున్నట్లు తెలిపారు. అటు తమిళ నటుడు విజయ్ రాజకీయ ప్రవేశాన్ని స్వాగతించారు. ప్రజాదరణలో ఎంజీఆర్ తర్వాత అంతటి స్పందన విజయ్‌కే దక్కుతోందని ప్రశంసించారు. రాజకీయాలు ఎంతో ఖర్చుతో, సమయంతో కూడుకున్న వ్యవహారం కాబట్టి, ప్రస్తుతం సినిమాలపైనే దృష్టి పెడుతున్నట్లు స్పష్టం చేశారు. మొత్తం మీద ఈ కార్యక్రమం ‘బైకర్‘ చిత్రంతో రాజశేఖర్ అందుకున్న విజయాన్ని అభినందించడమే కాకుండా, సినీ పాత్రికేయులతో ఆయనకున్న దశాబ్దాల అనుబంధాన్ని గుర్తుచేసింది.

## ఎన్టీఆర్-ప్రశాంత్ నీల్ మూవీ క్రేజీ అప్‌డేట్



తెలంగాణ పత్రిక ఏప్రిల్ 15

జూనియర్ ఎన్టీఆర్, సెన్సేషనల్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో రాబోతున్న భారీ యాక్షన్ ఎంటర్టైనర్ (వర్కింగ్ టైటిల్: డ్రాగన్) కోసం చిత్రబృందం భారీ తారాగణాన్ని రంగంలోకి దింపుతోంది. తాజా సమాచారం ప్రకారం, ఈ చిత్రంలో బాలీవుడ్ స్టార్ హీరోయిన్ అలియా భట్ కీలక పాత్రలో నటించనున్నట్లు తెలుస్తోంది. ‘ఆర్ఆర్ఆర్‘ తర్వాత ఎన్టీఆర్-అలియా జోడీని మళ్ళీ వెండితెరపై చూడాలని ఆశపడుతున్న అభిమానులకు ఇది తీపి కబురు. ఇప్పటికే చిత్రబృందం ఆమెతో సంప్రదింపులు జరిపిందని, అలియా కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు వార్తలు వస్తున్నాయి. మరోవైపు, ఈ సినిమాలో పవర్‌ఫుల్ విలన్ పాత్ర కోసం బాలీవుడ్ నటుడు షాహిద్ కపూర్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. మొదట ఈ పాత్ర కోసం మలయాళ నటుడు టొవినో థామస్‌ను అనుకున్నప్పటికీ, డేట్స్ సర్దుబాటు కాకపోవడంతో ఆయన తప్పుకున్నారు. ఇప్పుడు షాహిద్ కపూర్‌ను విలన్‌గా చూపించి పాన్-ఇండియా స్థాయిలో సినిమాపై అంచనాలు పెంచాలని ప్రశాంత్ నీల్ ప్లాన్ చేస్తున్నారట. ఈ భారీ తారాగణంపై అధికారిక ప్రకటన వస్తే, ఈ ప్రాజెక్ట్ బాక్సాఫీస్ వద్ద ప్రకంపనలు సృష్టించడం ఖాయమని అభిమానులు అంటున్నారు.

## ‘టాక్సిక్‘ వాయిదా పై క్లారిటీ.. పుకార్లకు చెక్ పెట్టిన చిత్రం యూనిట్

తెలంగాణ పత్రిక ఏప్రిల్ 15



రాకింగ్ స్టార్ యశ్ కథానాయకుడి గా నటిస్తున్న పాన్-ఇండియా చిత్రం ‘టాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్-అప్స్‘ విడుదల మళ్ళీ వాయిదా పడింద ంటూ సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని చిత్రం బృందం తీవ్రంగా ఖండిం చింది. ముందుగా ప్రకటించినట్టు గానే జూన్ 4, 2026న సినిమా కచ్చితంగా ప్రేక్షకుల ముందుకు వస్తుందని స్పష్టం చేసింది. ఈ మేరకు జరుగుతున్న ప్రచారంలో ఎలాంటి నిజం లేదని, అభిమానులు ఆందోళన చెందవద్దని కోరింది. గీతూ మోహన్‌దాస్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా పోస్ట్-ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయని చిత్రం యూనిట్ తెలిపింది. ఈ వదంతులకు చెక్ పెడుతూ, హీరో యశ్ ప్రస్తుతం అమెరికాలో ఉన్నారు. లాస్ వెగాస్‌లో జరుగుతున్న ప్రతిష్ఠాత్మక ‘సినిమాకాన్‘ ఈవెంట్‌లో ఆయన పాల్గొని, ‘టాక్సిక్‘ అంతర్జాతీయ ప్రమోషన్లను ప్రారంభించారు. ఈ పర్యటనలో యశ్ ‘టాక్సిక్‘తో పాటు తాను నటిస్తున్న మరో భారీ చిత్రం ‘రామాయణ‘ ప్రమోషన్ల బాధ్యతలను కూడా చూసుకుంటున్నారు. నితీశ్ తివారీ దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న ‘రామాయణ‘లో యశ్ రావణుడి పాత్ర పోషిస్తున్న సంగతి తెలిసిందే.

## రూ.3000 కోట్ల క్లబ్‌లో ‘ధురంధర్‘ ఫ్రాంచైజీ.. బాహుబలి, పుష్పలను వెనక్కి నెట్టి చారిత్రక రికార్డ్

తెలంగాణ పత్రిక ఏప్రిల్ 15

బాలీవుడ్ స్టార్ రణ్‌వీర్ సింగ్ నటించిన ‘ధురంధర్‘ ఫ్రాంచైజీ భారత సినీ చరిత్రలో ఒక అరుదైన మైలురాయిని అందుకుంది. రెండు భాగాలుగా వచ్చిన ఈ సిరీస్, ప్రపంచ వ్యాప్తంగా బాక్సాఫీస్ వద్ద రూ. 3000 కోట్లకు పైగా వసూళ్లు సాధించిన తొలి భారతీయ ఫ్రాంచైజీగా చరిత్ర సృష్టించింది. ఈ క్రమంలో రాజమౌళి రూపొందించిన ‘బాహుబలి‘, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ‘పుష్ప‘ ఫ్రాంచైజీలను అధిగమించడం విశేషం. ట్రేడ్ వర్గాల సమాచారం ప్రకారం ‘ధురంధర్‘ మొదటి భాగం ప్రపంచవ్యాప్తంగా రూ. 1,307.35 కోట్లు వసూలు చేయగా, ఇటీవలే విడుదలై నెల రోజులు పూర్తి చేసుకోబోతున్న ‘ధురంధర్: ది రివెంజ్‘ ఇప్పటివరకు రూ. 1,712 కోట్లకు పైగా రాబట్టింది. దీంతో రెండు చిత్రాల మొత్తం వసూళ్లు రూ. 3,019.35 కోట్లకు చేరాయి. ఇదే సమయంలో ‘బాహుబలి‘ ఫ్రాంచైజీ రూ. 2,438 కోట్లు, ‘పుష్ప‘ ఫ్రాంచైజీ రూ. 2,092.20 కోట్ల వసూళ్లతో తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. ప్రస్తుతం థియేటర్లలో విజయవంతంగా ప్రదర్శితమవుతున్న ‘ధురంధర్: ది రివెంజ్‘ చిత్రం ఒక్కటే 27 రోజుల్లో ప్రపంచవ్యాప్తంగా రూ. 1,727.93 కోట్ల గ్రాస్ వసూలు చేసింది. ఇందులో భారతదేశంలో గ్రాస్ వసూళ్లు రూ. 1,311.68 కోట్లు కాగా, ఓవర్సీస్‌లో రూ. 416.25 కోట్లు ఉన్నాయి. ఈ చిత్రం విడుదలైన తొలి 11 రోజుల్లోనే మొదటి భాగం లైఫ్‌టైమ్ కలెక్షన్లను అధిగమించి సత్తా చాటింది. ఈ ఘనతపై ప్రముఖ ట్రేడ్ విశ్లేషణ సంస్థ శాక్‌నిల్క్ నివేదిక స్పందిస్తూ... “ఈ రూ.




3000 కోట్ల మైలురాయి కేవలం ఒక సంఖ్య కాదు. భారతీయ ఫ్రాంచైజీలను ప్రపంచ వేదికపై చూసే దృష్టికోణంలో వచ్చిన మార్పుకు ఇది సంకేతం. ఇప్పటివరకు భారతీయ సినిమా ఎన్నో బ్లాక్‌బస్టర్లను అందించింది. కానీ, ప్రపంచంలోని అతిపెద్ద ఫిల్మ్ సిరీస్‌లతో పోటీపడగల సత్తా మన కథలకు ఉందని ధురంధర్ నిరూపించింది“ అని పేర్కొంది. గల్ఫ్ దేశాలు, చైనాలో విడుదల కాకుండానే ఈ స్థాయి వసూళ్లు సాధించిన తొలి భారతీయ చిత్రంగా కూడా ‘ధురంధర్ 2‘ నిలిచింది. రణ్‌వీర్ సింగ్‌తో పాటు అర్జున్ రాంపాల్, ఆర్. మాధవన్, సంజయ్ దత్ ఈ చిత్రంలో కీలక పాత్రలు పోషించారు.

## 15 ఏళ్లుగా అక్షయ్ కుమార్ సమోసాలకు ఎందుకు దూరంగా వుంటున్నారు

తెలంగాణ పత్రిక ఏప్రిల్ 15



బాలీవుడ్ స్టార్ హీరో అక్షయ్ కుమార్ తన ఆరోగ్యం, ఫిట్‌నెస్ విషయంలో ఎంత శ్రద్ధ తీసుకుంటారో అందరికీ తెలిసిందే. 60 ఏళ్లకు దగ్గరవుతున్నా ఇప్పటికీ ఆయన ఎంతో చురుగ్గా, ఆరోగ్యంగా కనిపిస్తుంటారు. అయితే, తన ఆహార నియమాల గురించి ఆయన తాజాగా ఒక ఆసక్తికరమైన విషయాన్ని వెల్లడించారు. తాను హోస్ట్ చేస్తున్న ‘వీల్ ఆఫ్ ఫార్చ్యూన్‘ అనే క్విజ్ షోలో ఈ విషయంపై మాట్లాడారు. షోలో పాల్గొన్న విధి భరాని, రివాజ్ ఘిమిరే, నీలం రాజ్‌పుత్ అనే కంటెస్టెంట్లతో అక్షయ్ కుమార్ సరదాగా ముచ్చటించారు. ఈ క్రమంలో కంటెస్టెంట్ విధి “మీరు గత 15 ఏళ్లుగా సమోసాలు తినలేదని విన్నాను. అది నిజమేనా?“ అని అడిగింది. దానికి అక్షయ్ కుమార్ ఎంతో తేలికగా “అవును, దానిలో తప్పేముంది?“ అని బదులిచ్చారు. అంత రుచికరమైన సమోసాను తినకుండా ఎలా ఉండగలుగుతున్నారని ఆమె ఆశ్చర్యం వ్యక్తం చేసింది. దీనికి అక్షయ్ కుమార్ వివరణ ఇస్తూ.. తాను సమోసా తినకపోవడానికి డైటింగ్ లేదా బరువు పెరగడం కారణం కాదని స్పష్టం చేశారు. కేవలం అసిడిటీ సమస్య వస్తుందనే దానికి దూరంగా ఉంటున్నానని తెలిపారు. సమోసా తిన్న తర్వాత వచ్చే అసౌకర్యం తనకు ఇష్టం ఉండదని చెప్పారు. ఈ సందర్భంగా ఒక పాత జ్ఞాపకాన్ని గుర్తుచేసుకుంటూ, “నా కెరీర్‌లో ‘జబ్ తక్ రహేగా సమోసే మే ఆలూ‘ అనే పాట ఎంత పాపులర్ అయ్యిందో తెలిసిందే. ఆ పాట చిత్రీకరణ సమయంలో కూడా నేను ఒక్క సమోసా కూడా తినలేదు“ అని చెప్పి అందరినీ ఆశ్చర్యపరిచారు. అక్షయ్ కుమార్ క్రమశిక్షణ కలిగిన జీవనశైలికి పెట్టింది పేరు. ఆయన ప్రతిరోజూ సూర్యోదయానికి ముందే నిద్రలేస్తారు, రాత్రి 7 గంటల లోపే భోజనం పూర్తి చేస్తారు. అంతేకాకుండా సినిమాల్లో ఎంతటి ప్రమాదకరమైన స్టంట్స్ అయినా డూప్ లేకుండా తనే స్వయంగా చేస్తుంటారు. ఈ ఆరోగ్యకరమైన అలవాట్లే తన ఫిట్‌నెస్‌కు కారణమని ఆయన పలు సందర్భాల్లో చెప్పారు. ఇక సినిమాల విషయానికొస్తే, అక్షయ్ కుమార్ ప్రస్తుతం ‘భూత్ బంగ్లా‘ అనే సినిమాలో నటిస్తున్నారు. ఈ చిత్రంలో ఆయనతో పాటు రాజ్‌పాల్ యాదవ్, పరేష్ రావల్, టబు, వామికా గబ్బి, దివంగత నటుడు అస్రానీ వంటి ప్రముఖులు నటించారు. ఈ సినిమా రేపు ప్రేక్షకుల ముందుకు రానుంది.

## అన్నెసీ ఫెస్టివల్ కు ‘బాహుబలి‘... యానిమేషన్ అనేది హద్దులు లేని కాన్వాస్ అన్న రాజమౌళి

తెలంగాణ పత్రిక ఏప్రిల్ 15



యానిమేషన్‌కు ఎలాంటి హద్దులు ఉండవని తాను ఎప్పుడూ నమ్ముతానని ప్రముఖ దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి అన్నారు. ప్రతిష్ఠాత్మక అన్నెసీ 2026 ఫెస్టివల్‌కు ‘బాహుబలి: ది ఎటర్నల్ వార్’ యానిమేషన్ చిత్రం ఎంపికవడం భారతీయ సినిమాకు దక్కిన అరుదైన గౌరవమని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా తన ఆనందాన్ని పంచుకున్నారు. రాజమౌళి సమర్పణలో, ఆర్కా మీడియా వర్క్స్ నిర్మిస్తున్న యానిమేషన్ చిత్రం ‘బాహుబలి: ది ఎటర్నల్ వార్‘. ఈ చిత్రం ‘అన్నెసీ ఇంటర్నేషనల్ యానిమేషన్ ఫిల్మ్ ఫెస్టివల్ 2026‘కు ఎంపికైంది. యానిమేషన్ రంగం లో ఆస్కార్‌గా భావించే ఈ వేడుకలో ‘వర్క్ ఇన్ ప్రోగ్రెస్‘ విభాగంలో దీన్ని ప్రదర్శించనున్నారు. భారతీయ మెయిన్‌స్ట్రీమ్ సినిమాకు చెందిన యానిమేషన్ ప్రాజెక్ట్ ఈ ఫెస్టివల్‌కు ఎంపిక కావడం ఇదే తొలిసారి. రాజమౌళి తన ట్వీట్‌లో ఈ ప్రాజెక్ట్‌పై పనిచేస్తున్న నిర్మాత శోభు యార్లగడ్డ, దర్శకుడు ఇషాన్ శుక్లాతో పాటు మొత్తం బృందాన్ని అభినందించారు. ప్రపంచంలోని అత్యంత ప్రతిష్ఠాత్మక యానిమేషన్ వేదికపై తమ విజన్‌ను ప్రదర్శించేందుకు టీమ్ మొత్తం ఎంతో ఉత్సాహంగా ఉందని తెలిపారు. ‘బాహుబలి: ది ఎటర్నల్ వార్‘లో మహిష్మతి సామ్రాజ్యం, అమరేంద్ర బాహుబలి, భల్లాలదేవుడి కథలను యానిమేషన్ రూపంలో మరింత అద్భుతంగా చూపించనున్నారు. ఈ ఎంపిక భారత యానిమేషన్ రంగానికి గొప్ప ప్రోత్సాహాన్ని ఇచ్చిందని, ప్రపంచ యానిమేషన్ పటంలో భారతీయ కథలకు ఇది ప్రత్యేక స్థానం కల్పిస్తుందని సినీ వర్గాలు భావిస్తున్నాయి.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143